# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 267 | 07 బుధవారం అక్టోబర్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


### రాహుల్ గాంధీ సహా ఇండియా

# బ్లాక్ కూటమి నేతల అరెస్ట్..

### ఢిల్లీలో ఉద్రిక్తత



సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ ఢిల్లీలోని ఆకాశవాణి భవన్ వద్ద ఇండియా కూటమి నేతలు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంకా గాంధీ సహా కీలక నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఆందోళనకరంగా మారింది.ఇండియా బ్లాక్ ఎంపీలు మంగళవారం పార్లమెంట్ నుంచి ఈసీఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించాలని భావించారు. ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సహా వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలు, ఇతర నేతలు హాజరయ్యారు. అయితే, వీరిని ఈసీఐ భవనం వద్దకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆకాశవాణి భవన్ వద్ద నేతలు ఆందోళనకు దిగారు. దీంతో వీరిని మంగళవారం రాత్రి ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## గోషామహల్‌లో ముస్లిం ఓట్ల తొలగింపునకు కుట్ర



2 లో

- ముస్లిం ఓటర్లే లక్ష్యంగా కుట్ర జరుగుతోందన్న ఒవైసీ
- -పెద్ద సంఖ్యలో ఫారం-7 దరఖాస్తులు సమర్పిస్తున్నారని ఆరోపణ
- -వారిపై కేసులు నమోదు చేయాలని ఒవైసీ డిమాండ్

## తమిళనాడు సీఎం విజయ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు



- ●తమిళనాడు సీఎం విజయ్‌తో టీడీపీ ఎంపీల బృందం భేటీ
- ●విజయవాడలో జరిగే 'విజయవాడ ఉత్సవ్'కు ప్రత్యేక ఆహ్వానం
- ●లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో విజయ్‌ని కలిసిన పలువురు ఎంపీలు
- ●సీఎం విజయ్ వినయం, ఆప్యాయత ఆకట్టుకున్నాయని ట్వీట్

## వరుసగా రెండో సెషన్‌లోనూ అదే జోష్..

## భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ..!



భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు కూడా భారీ లాభాల్లో ముగిశాయి. గత వారం వరుసగా నాలుగు సెషన్‌లలో మూటగట్టుకున్న నష్టాలకు సోమవారం నాటి ట్రేడింగ్‌తో బ్రేక్ పడింది. సోమవారం నాటి జోష్ మంగళవారం కూడా కనిపించింది. మంగళవారం కూడా దేశీయ మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన నిర్ణయం వెలువడనున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు ఫార్మా, ప్రైవేట్ బ్యాంకింగ్ చమురు-గ్యాస్ షేర్లను కొనుగోలు చేశారు.

# సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్..

### 100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!



- -దక్షిణ రాష్ట్రాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్
- -సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్
- -ఏపీ, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు
- -హైదరాబాద్ డాక్టర్‌ను మోసం చేసి రూ.11 కోట్లు కాజేసిన కేసులో దర్యాప్తు

2 లో

## దుర్గం చెరువు అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్..

### సీఏంసీ కీలక నిర్ణయం



- -దుర్గం చెరువు అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు
- -140 ఎకరాల్లో అభివృద్ధి పనులకు సీఏంసీ స్థాయీ సంఘం ఆమోదం
- -చెరువులోకి మురుగునీటిని అరికట్టేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలు
- -చింతల కుంట చెరువు పునరుద్ధరణకు రూ.21.59 కోట్లు కేటాయింపు
- -పలు అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్



## తెలంగాణలో కరవు పరిస్థితులు.. 320 మండలాల్లో

# తీవ్ర దుర్భిక్షం

- -తెలంగాణలో 320 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు
- -ఎల్ నినో ప్రభావంతోనే ఈ పరిస్థితి అని ప్రాథమిక అంచనా
- -సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం
- -కరవుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం
- -కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి వెళ్లనున్న మంత్రుల బృందం

ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరవు తీవ్రత ఆందోళనకరంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని 18 జిల్లాల్లో గల 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు.

మిగతా 2 లో

## ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు..

### రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు



- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- -ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
- -ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులుపూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా ఆరా తీశారు. రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత



2 లో

- -ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత
- -వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన
- -కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య

### ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి

# సమీక్ష...

## కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!



- ▶▶ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ▶▶సర్వేలో 45 ఎకరాల భూమి తేడా ఉన్నట్టు గుర్తింపు
- ▶▶రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- ▶▶అదే భూమిలో అమరవీరుల కాలనీ నిర్మాణానికి ఆదేశం
- ▶▶జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచన

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా, క్షేత్రస్థాయి సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీంతో గల్లంతైన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష... కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!

ఈ భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, సంబంధిత రెవెన్యూ రికార్డులను సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని స్పష్టం చేశారు.సర్వే నంబర్ 325లోని భూమిని అమరవీరుల కుటుంబాల కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ 'అమరవీరుల కాలనీ' నిర్మించి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని గతంలో అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకే రెవెన్యూ అధికారులు ఇటీవలి వారాల్లో ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# తమిళనాడు సీఎం విజయ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను తెలుగుదేశం పార్టీ ఎంపీల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. విజయవాడలో నిర్వహించనున్న 'విజయవాడ ఉత్సవ్'కు ఆయనను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ విషయాన్ని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు.

లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలోని ఈ బృందంలో ఎంపీలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కేశినేని శివనాథ్, జి.ఎం.సి. హరీశ్ బాలయోగిలతో పాటు విజయవాడ ఉత్సవ్ కమిటీ ఛైర్మన్ కె. మురళి ఉన్నారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా, చిరస్మరణీయంగా జరిగిందని శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. సీఎం విజయ్ చూపిన వినయం, ఆప్యాయత, సౌజన్యం తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. తెలుగు, తమిళ ప్రజల మధ్య సరిహద్దులకు అతీతమైన సాంస్కృతిక, కళా, సినీ, సంప్రదాయ బంధం ఉందని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈ స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు 'విజయవాడ ఉత్సవ్' ఒక అద్భుతమైన వేదిక అని ఆయన వివరించారు. ఈ వేడుక కోసం విజయ్‌ను విజయవాడకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని, ఆయన రాక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.

# సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్.. 100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!

సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

ఆన్‌లైన్ మోసాల ద్వారా సంపాదించిన డబ్బును దాచిపెట్టడానికి, తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తుంటారు. ఫిషింగ్, పెట్టుబడి మోసాల ద్వారా కొల్లగొట్టిన డబ్బును అసలు సూత్రధారులెవరో తెలియకుండా చేసేందుకు ఈ ఖాతాలు మాధ్యమంగా పనిచేస్తాయి. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి, ప్రధాన నిందితులను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# వరుసగా రెండో సెషన్‌లోనూ అదే జోష్.. భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ..!

దాంతో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా రెండో సెషన్‌లోనూ లాభపడ్డాయి. సెన్సెక్స్ 685.34 పాయింట్లు పెరిగి 73,067.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 220.35 పాయింట్లు లాభపడి 22,776.10 వద్ద స్థిరపడింది. దాంతో నిఫ్టీ మరోసారి 22,750 మార్కును చేరింది. నిఫ్టీ 22,800 స్థాయిని నిలబెట్టుకుంటే 23,000 మార్కు దిశగా వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దిగువన 22,600 వద్ద తక్షణ మద్దతు ఉందని, ఆ తర్వాత 22,500 కీలక స్థాయిగా ఉంటుందని తెలిపారు. అమ్మకాల ఒత్తిడి క్రమంగా తగ్గుతున్నదని చెప్పారు. ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయంపై మార్కెట్ వర్గాలు ప్రధానంగా దృష్టిపెట్టాయి. వడ్డీ రేట్లు, నగదు లభ్యత, ఆర్థిక పరిస్థితులపై కేంద్ర బ్యాంకు వైఖరి ఎలా ఉంటుందన్న దానిపై ఇన్వెస్టర్‌లు ఆసక్తిగా ఉన్నారు. నిఫ్టీలో ట్రెంట్, బీఎస్‌ఈ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఫార్మా, కెమికల్ షేర్లలో కొనుగోళ్లు ఎక్కువగా కనిపించాయి. నిఫ్టీ ఫార్మా సూచీ అత్యధికంగా లాభపడగా, కెమికల్ సూచీ ఆ తర్వాత స్థానంలో నిలిచింది.

# కైసర్ నగర్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

## 480 కుటుంబాలకు సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యం: కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, అక్టోబర్ 06, మన నేషనలిస్ట్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న నాలుగు ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మంత్రులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చే దిశగా కైసర్ నగర్‌లో 480 కుటుంబాలకు గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకరమన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లను అందించాలని కోరారు. అనంతరం మంత్రులతో కలిసి లబ్ధిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ మనో చౌదరి, కార్పొరేషన్ ఛైర్మన్లు అజయ్, చరణ్ కౌశిక్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి, కూన శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

## ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత

## వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన

## కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల–వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలంగాణలో కరవు పరిస్థితులు.. 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం

డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయం, పంచాయతీ రాజ్ వంటి వివిధ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల (జూన్–సెప్టెంబర్) వర్షపాతంతో పాటు 12 ప్రామాణికాంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, దీనికి అవసరమైన సమగ్ర సమాచారంతో మరో నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. కరవు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి, ప్రభావిత మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం అందించాలని కోరనుంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని అంచనా వేయగా, తాజా అంచనాల్లో ప్రకారం ఆ సంఖ్య 320కి పెరిగింది.

# దుర్గం చెరువు అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్.. సీఏంసీ కీలక నిర్ణయం

హైదరాబాద్‌లోని ప్రఖ్యాత దుర్గం చెరువు సమగ్ర అభివృద్ధి, పునరుద్ధరణ కోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఏంసీ) సిద్ధమవుతోంది. సుమారు 140 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే ఈ ప్రతిపాదనకు సోమవారం జరిగిన సీఏంసీ స్థాయీ సంఘం సమావేశంలో ఆమోదం లభించిందని అధికారులు తెలిపారు. ఈ ఎస్పీవీ ద్వారా చెరువు అభివృద్ధి ప్రాజెక్టును ప్రత్యేకంగా చేపట్టడంతో పాటు, ఈ కార్యక్రమానికి అవసరమైన నిధుల సమీకరణ కూడా సులభతరం అవుతుందని భావిస్తున్నారు.

దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా అరికట్టేందుకు అధికారులు కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే చెరువు చుట్టూ నాలుగు ప్రధాన మురుగునీటి మార్గాలను గుర్తించి, వాటిని అడ్డగించి శుద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించారు. గతంలోనూ దుర్గం చెరువు చుట్టూ వాకింగ్, జాగింగ్ ట్రాక్‌లు, ఇతర ప్రజా సౌకర్యాలు కల్పించారు. తాజా నిర్ణయంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఇదే సమావేశంలో మరికొన్ని కీలక ప్రతిపాదనలకు కూడా స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది. చింతల కుంట చెరువు పునరుద్ధరణ కోసం రూ.21.59 కోట్లు, కూకట్‌పల్లి జోన్‌లో బాక్స్ డ్రెయిన్ పనుల పూర్తికి రూ.5.95 కోట్లు, గజులరామారం సర్కిల్ ఆఫీస్ భవన నిర్మాణానికి రూ.5.18 కోట్లు కేటాయించారు. మున్సిపల్ సమస్యలకు సాంకేతిక పరిష్కారాల కోసం తెలంగాణ ప్రభుత్వ సంస్థ అయిన టీ–వర్క్స్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)కు కూడా ఆమోదం లభించింది.

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఏంసీ కమిషనర్ జి.శ్రీజన, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు డెక్కన్ క్రానికల్ తన కథనంలో వెల్లడించింది.

# మూసాపేట గార్మి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ రామారశీ శ్రీశైలం గౌడ్

**మన నేషనలిస్ట్ ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలో జరిగిన గార్మి ఉత్సవాల్లో మాజీ కౌన్సిలర్ రామారశీ శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మూసాపేట అసుర్ ఖానా కమిటీ, మజీద్ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీశైలం గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్, అజీజ్, గౌస్, యాకూబ్, జున్ను పాషా, రషీద్, ఇస్మాయిల్, హలీం స్థానిక నాయకులు రాము గౌడ్ బాబీ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ వెంకటేష్ గౌడ్ సప్పిడి శ్రీనివాస్ రావు, సప్పిడి జగన్మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# గోషామహల్‌లో ముస్లిం ఓట్ల తొలగింపునకు కుట్ర: అసదుద్దీన్ ఒవైసీ

గోషామహల్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా తొలగించేందుకు కుట్ర జరుగుతోందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా బల్క్ దరఖాస్తుల ద్వారా ఈ ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించాం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గోషామహల్‌లోని బూత్ నంబర్ 28, 30, 127లో ముస్లిం ఓటర్ల పేర్లను తొలగించేందుకు ముందుగానే ప్రింట్ చేసిన ఫారం–7 దరఖాస్తులను సమర్పిస్తున్నారని ఆరోపించారు. ఈ ఓటర్లందరి పేర్లు కనీసం 2002 నుంచి జాబితాలో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఒకే వ్యక్తి 122 దరఖాస్తులు ఎలా సమర్పిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కుట్ర వెనుక బీజేపీ నాయకులు ఉన్నారని ఒవైసీ ఆరోపించారు. బల్క్‌గా, తప్పుడు ఫారం–7 దరఖాస్తులు దాఖలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియను పాత పద్ధతిలోనే జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యదర్శి భాస్కర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన వివేకానంద నగర్ సంఘం నేతలు, మిత్రులు

**మన నేషనలిస్ట్ ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యదర్శి ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డికి వివేకానంద నగర్ సంఘం నేతలు, మిత్రులు ఘనంగా సన్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డిని అభినందిస్తూ వివేకానంద నగర్‌కు చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు, సంఘం అభివృద్ధికి చేస్తున్న కృషిని వారు అభినందించారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సేవాభావాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం ద్వారా సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ యువతను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు మిత్రులు శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్రీనివాస్, షేక్ భాష, రాములు, కృష్ణ తదితరులు



# రక్తదానం మరొకరి ప్రాణాన్ని నిలబెడుతుంది

## లయన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, అక్టోబర్ 06, మన నేషనలిస్ట్:**

రక్తదానం చేయడం ద్వారా మరొకరి విలువైన ప్రాణాన్ని కాపాడవచ్చని లయన్స్ క్లబ్ 320బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సంయుక్త ఆధ్వర్యంలో జీడిమెట్లలోని జేఐఏ భవనంలో రెండు రోజులపాటు ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి చల్లా శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లారెడ్డి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కనీసం 20 వరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రక్తదాన శిబిరాల ద్వారా సేకరించే రక్తం తలసేమియా బాధితులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. శిబిరంలో గుండె, ఊపిరితిత్తులు, సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 1,000 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సుమారు 35 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు నిర్వాహకులు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు కోనేరు సాయి కిషోర్, సికింద్రాబాద్ నార్త్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్, సిద్ధారెడ్డి, సత్యనారాయణ, ఎస్.ఆర్. భాషా తదితరులు పాల్గొన్నారు.



## తూప్రాన్ మండలం పలు గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్

**తూప్రాన్ మన నేషనలిస్ట్ ప్రతినిధి అక్టోబర్ 06:-**

బిజెపి చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మండలం కిష్టాపూర్,ఇస్లాంపూర్,గుండ్రేడ్డిపల్లి,దాతర్పల్లి గ్రామాలలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, చిన్నారులు మరియు గర్భిణుల సంక్షేమానికి అహరహం శ్రమిస్తున్న ఆశా వర్కర్లను,అంగన్‌వాడీ టీచర్లను మరియు కార్యకర్తలను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి తూప్రాన్ మండల బిజెపి అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై సన్మాన గ్రహీతలకు శాలువాలు కప్పి పూలమాలలతో ఆత్మీయంగా గౌరవించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ విలేకరులతో మాట్లాడుతూ..సమాజంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆశా వర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు మరియు కార్యకర్తల సేవలు అమోఘమైనవి.కరోనా వంటి కష్టకాలంలో సైతం తమ ప్రాణాలను పణంగా పెట్టి గ్రామాల్లో ప్రజారోగ్యాన్ని కాపాడిన ఘనత వారిదే.బిజెపి చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ ద్వారా ఇలాంటి క్షేత్రస్థాయి యోధులను గౌరవించుకోవడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు.సమాజ సేవలో ముందుండే ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రోత్సహించడమే సేవా సంకల్ప అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.మోదీ నాయకత్వంలో బిజెపి ఎల్లప్పుడూ శ్రమ జీవులకు,సేవా దృక్పథం కలిగిన వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.? ఈ కార్యక్రమంలో బిజెపి మండల జిల్లా కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,మండల ఎస్సీ మోర్చ యాదగిరి,శక్తి కేంద్రం ఇంచార్జ్ కుంట రాజు,బూత్ అధ్యక్షులు జోడు నవీన్,కరుణాకర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు



# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకూ ప్రాధాన్యం ఇవ్వాలి- రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల

-రైతులకు అదనపు ఆదాయ మార్గాలు కల్పించే ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి





**రామాయంపేట, అక్టోబర్ 06: మన నేషనలిస్ట్ ప్రతినిధి:**

పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి విస్తృతంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల పిలుపునిచ్చారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రామాయంపేట పట్టణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని జీడిమామిడి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. ముఖ్యంగా రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే జీడిమామిడి వంటి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. జీడిమామిడి తోటల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు దోహదపడటంతో పాటు రైతులకు దీర్ఘకాలికంగా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని గవర్నర్ పేర్కొన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉద్యాన పంటల సాగును విస్తరించాలని సూచించారు.

**మొక్క నాటడం మాత్రమే కాదు. సంరక్షణ కూడా ముఖ్యం**

ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి, అవి ఎదిగే వరకు నిరంతరం సంరక్షించే బాధ్యతను చేపట్టాలని గవర్నర్ కోరారు. మొక్కలు నాటే కార్యక్రమం లక్ష్యం పూర్తిగా నెరవేరాలంటే వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతతో పాటు ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని గవర్నర్ అన్నారు.

**ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మానవ జీవితం పూర్తిగా ప్రకృతిపైనే ఆధారపడి ఉందని, ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమానికి గవర్నర్ హాజరై ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లె చెరువు కట్టపై పక్షుల వీక్షణ కార్యక్రమం

**రామాయంపేట, అక్టోబర్ 6. మన నేషనలిస్ట్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మల్లె చెరువు కట్టపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యా సాగర్ ఆధ్వర్యంలో పక్షుల వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చెరువు పరిసరాల్లో సంచరిస్తున్న వివిధ రకాల పక్షులను పరిశీలిస్తూ వాటి కదలికలు, జీవన విధానాన్ని సిబ్బంది వీక్షించారు.పక్షుల సంరక్షణతో పాటు జీవ వైవిధ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అటవీ అధికారులు తెలిపారు. చెరువులు, నీటి వనరులు అనేక రకాల పక్షులకు సహజ ఆవాసాలుగా నిలుస్తాయని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ప్రకృతిని, పక్షుల జీవన విధానాన్ని దగ్గరగా పరిశీలించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకున్న గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం

**మెదక్, అక్టోబర్ 6 (మన నేషనలిస్ట్ ప్రతినిధి):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత ఆలయాన్ని మంగళవారం గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఆలయానికి చేరుకున్న దశరథానికి ఆలయ ఈఓ మఠం వీరేశం, పూజారులు, దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఏడుపాయల వనదుర్గామాత ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాశస్త్యం, పూజా కార్యక్రమాల వివరాలను దశరథానికి వివరించారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన ఆయన, అమ్మవారిని దర్శించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రామచందర్ రాజు, ఏపీఆర్ఓ బాబు రావు, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారుల వైద్యానికి రూ.1,43,421 ఆర్థిక సాయం

**మన నేషనలిస్ట్: ములుగు జిల్లా కన్నాయిగూడెం, :**

అగ్ని ప్రమాదంలో గాయపడిన చిన్నారుల వైద్యానికి ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో రూ.1,43,421 ఆర్థిక సాయం అందజేశారు.కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్ ఇద్దరు పిల్లలు మూడు రోజుల క్రితం ఆడుకుంటూ చెత్తకుప్ప మంటలో పడి 60 శాతం కాలిన గాయాలయ్యాయి. ప్రస్తుతం హనుమకొండలోని వేధా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యానికి రూ.3 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో సాయం చేయాలని తండ్రి రమేష్ కోరగా స్పందించిన ముప్పనపల్లి సహాయ నిధి దాతలు నిధులు సేకరించారు. సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి రూ.1,43,421 ను తండ్రి రమేష్ కు అందజేశారు.దాతల సహకారం మరువలేనిదని ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షుడు అబ్బు సతీష్ తెలిపారు.కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు వనం ప్రకాష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి రాంబాబు, దుర్గం ప్రభాకర్, కంచ రమేష్, తిప్పనపల్లి విజయ్, బోనం ముక్కుల కాటన్ రెడ్డి, ఎండీ ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న బత్తుల కనకయ్యకు ఆర్థిక సాయం చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి.

**నంగునూరు మన నేషనలిస్ట్:**

నంగునూరు మండలం లోని గట్లమల్యాల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బత్తుల కనకయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం గట్లమల్యాల గ్రామ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి గారు వెంటనే స్పందించి కనకయ్య కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయాన్ని పంపించారు.దేవిధంగా మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి గారు కూడా తన సొంతంగా రూ.5,000 ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో తమకు ఆర్థికంగా అండగా నిలిచిన వంగ రాజేశ్వర్ రెడ్డి గారు, ప్రకాష్ రెడ్డి గారికి బత్తుల కనకయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్లమల్యాల మాజీ సర్పంచ్ తిప్పని రమేష్ గారు, మాజీ ఎంపీటీసీ ఓజల్ గారు, సంతోష్ నగర్ సర్పంచ్ సరోజినీ నాయక్ రంగు వెంకన్న, మంతూరి మల్లేశం, దండ్ల మల్లేశం, అమరేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సదాలక్ష్మి ఇండస్ట్రీస్ లో షార్ట్ సర్క్యూట్ రూ.20 లక్షల విలువైన మిషనరీ, ధాన్యం దగ్ధం

**సుల్తానాబాద్ అక్టోబర్-06 మన నేషనలిస్ట్**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి ప్రాంతంలోని సదాలక్ష్మి ఇండస్ట్రీస్ లో మంగళవారం షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో డ్రై, వడ్లు నిల్వ ఉంచిన ప్రాంతంలో ఒక్కసారిగా ఈ, టెక్స్టేంజర్, డ్రయ్యర్ లో మంటలు చెలరేగడంతో పరిసరాల్లో క్రమంగా మంటలు విస్తరించడంతో మిల్లులోని మిషనరీతో పాటు ప్యాడీ ధాన్యం దగ్ధమైందనీ రైస్ మిల్ యజమాని పరిపాటి తిరుపతిరెడ్డి తెలిపారు.అగ్నిప్రమాదం విషయాన్ని గుర్తించిన వెంటనే మిల్లు నిర్వాహకులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేయడంతో మిల్లులోని ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా దీంతో మరింత భారీగా ఆస్తినష్టం జరగకుండా ఈ ప్రమాదంలో సుమారు ఇరవై లక్షల విలువైన మిషనరీ, ప్యాడీ దెబ్బతిన్నట్లు మిల్లు నిర్వాహకులు తెలిపారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. అగ్నిప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు, జరిగిన నష్టంపై అధికారులు పరిశీలన అనంతరం వెల్లడించాల్సి ఉంది.ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నారు..

# నశాముక్త మెదక్ కోసం సమష్టిగా కదలాలి





## -నశాముక్త భారత్--టీబీ ముక్త భారత్‌కు ప్రజా భాగస్వామ్యమే కీలకం

## -'జీవితానికి అవును.. నషాకు నో' అన్నదే మన నినాదం

## -డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ పోలీసులకు దేశంలో తొలి ట్రోఫీ రావడం అభినందనీయం

## -2029 నాటికి తెలంగాణను మత్తు పదార్థాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలి: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**మెదక్, అక్టోబర్ 06:మన నేషనలిస్ట్ ప్రతినిధి:**

సమాజంలో సమూల మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో తాము మార్పు తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, నషాకు బానిసలు కాబోమని ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలని అన్నారు. "జీవితానికి అవును.. నషాకు నో" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు.

మంగళవారం మెదక్ జిల్లా ఐడీఓసీలో నిర్వహించిన నశాముక్త భారత్ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నశాముక్తి ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నశాముక్తి సంకల్పాన్ని చాటారు.

### యువతే దేశ భవిష్యత్తు.. నషాకు దూరంగా ఉండాలి

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశాన్ని నశాముక్తంగా మార్చేందుకు చేపట్టిన నశాముక్త భారత్ అభియాన్‌ను విజయవంతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని గవర్నర్ అన్నారు. భారత్ ప్రపంచంలోనే అత్యంత యువ దేశాల్లో ఒకటని, అలాంటి యువశక్తి మత్తు పదార్థాలకు బానిసైతే దేశ అభివృద్ధికి తీవ్ర నష్టం కలుగుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా విద్యార్థులు, యువతకు చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో నశాముక్తి ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు.

### ఇంటి నుంచే నశాముక్తి ఉద్యమం ప్రారంభం కావాలి

నశాముక్తి ఉద్యమం ఇంటి నుంచే ప్రారంభం కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. కుటుంబం నుంచి పాఠశాలకు, పాఠశాల నుంచి గ్రామానికి, మండలానికి, జిల్లాకు అవగాహన విస్తరించాలని సూచిం చారు. విద్యార్థులు ఎవరైనా మత్తు పదార్థాలకు సంబం ధించిన కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు గుర్తిస్తే మౌనంగా ఉండకుండా వెంటనే ఉపాధ్యా యులు, ప్రధానో పాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ, సమస్యను ఆదిలోనే గుర్తించి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు."నశాముక్తి ఒక్కరి బాధ్యత కాదు.. ఇది మనందరి బాధ్యత" అని గవర్నర్ స్పష్టం చేశారు. అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు సమష్టిగా కృషి చేసినప్పుడే మెదక్‌ను నశాముక్త జిల్లాగా తీర్చిదిద్దగలమన్నారు.

### 2029 నాటికి నశాముక్త తెలంగాణ లక్ష్యం

2029 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాలు లేని రాష్ట్రంగా నిలపాలన్న ఆకాంక్షను గవర్నర్ వ్యక్తం చేశారు. హిమాచల్‌ప్రదేశ్ తరహాలో తెలంగాణలో ప్రతి ఇంటికీ నశాముక్తిపై చైతన్యం తీసుకెళ్లేందుకు మీడియా కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2029 నాటికి దేశాన్ని మత్తు పదార్థాల రహిత భారతదేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.

### డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ పోలీసులకు అభినందనలు

డ్రగ్స్ నిర్మూలనతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంలో సమర్థవంతమైన చర్యలు చేపట్టిన తెలంగాణ పోలీసులకు దేశంలోనే తొలి ట్రోఫీ లభించడం గర్వకారణమని గవర్నర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులను ప్రత్యేకంగా అభినం దించారు. భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించే శక్తులు యువతను పెడదారి పట్టించేందుకు మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. అందువల్ల యువతను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

### ప్రతి నెలా ఒక పాఠశాలలో అవగాహన కార్యక్రమం

ప్రతి నెల కనీసం ఒక పాఠశాలలో యువతకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించే అవగాహన కార్యక్రమం నిర్వహించాలని గవర్నర్ సూచించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని కోరారు. హైదరాబాద్‌లో జూన్ నెలలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర ప్రముఖుల సమక్షంలో సుమారు 15 వేల మంది విద్యార్థులతో నశాముక్తి ప్రతిజ్ఞ చేయించిన విషయాన్ని గవర్నర్ గుర్తుచేశారు. ఆ సంకల్పాన్ని ఒక్క కార్యక్రమానికే పరిమితం చేయకుండా ప్రతి పాఠశాల, ప్రతి గ్రామం, ప్రతి కుటుంబానికి తీసుకెళ్లాలని సూచించారు.

### టీబీ నిర్మూలనకూ సమష్టి కృషి అవసరం

నశాముక్త భారత్‌తో పాటు టీబీ ముక్త భారత్ లక్ష్య సాధనకు కూడా ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని గవర్నర్ అన్నారు. టీబీ పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. టీబీ బాధితులు వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చని చెప్పారు. నశాముక్తి, టీబీ నిర్మూలనపై గ్రామీణ స్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

### నశాముక్తి సంకల్పాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలి

జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాయకత్వంలో నశాముక్తి సంకల్పాన్ని మెదక్ జిల్లా ప్రజా సంకల్పంగా మార్చాలని గవర్నర్ అన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలు కనిపిస్తే పోలీసు, పౌర పరిపాలన సమన్వయంతో తక్షణమే సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రూపొందించే కార్యాచరణకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "నశాముక్త మెదక్.. టీబీ ముక్త మెదక్.. ఆరోగ్యవంతమైన, సురక్షితమైన, శక్తిమంతమైన సమాజం" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గవర్నర్ ఆకాంక్షించారు.

### మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల పిలుపు

మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్‌రావు, ఎమ్మెల్యే శ్రీ రోహిత్‌రావు మాట్లాడుతూ నశాముక్త మెదక్, నశాముక్త తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు కుటుంబాలు, విద్యాసంస్థలు, పోలీసులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

### మీడియా మరింత చైతన్యం తీసుకురావాలి

అనంతరం ఐడీఓసీ వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ నశాముక్త తెలంగాణ, నశాముక్త భారత్ సాధనలో మీడియా మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు నిరంతరం తెలియజేస్తూ ప్రతి ఇంటిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలకు మీడియా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.

### గవర్నర్‌కు ఘన స్వాగతం

నశాముక్త భారత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మెదక్ ఐడీఓసీకి చేరుకున్న గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాకు మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్‌రావు, ఎమ్మెల్యే శ్రీ రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమా సింగ్, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

### 'నశాముక్త భారత్' సెల్ఫీ పాయింట్ వద్ద సందడి

కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 'నశాముక్త భారత్' సెల్ఫీ పాయింట్ వద్ద గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్‌రావు, ఎమ్మెల్యే శ్రీ రోహిత్‌రావు కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ను గవర్నర్ సందర్శించి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించారు. విజిటర్స్ అండ్ సజేషన్ బుక్ లో సందేశం తో కూడిన సమాచారం వ్రాసి సంతకం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా ఒక ఎకరా భూమి కేటాయించాలని రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ తిరుమలేష్ వినతి పత్రం అందజేయాగ పని చేయించాలని వ్యక్తిగత కార్యదర్శి దానకిషోర్ ను అదేశించారు. అనంతరం మహిళా శక్తి స్టాళ్లను సందర్శించిన గవర్నర్.. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించి వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దాన కిషోర్, జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమా సింగ్, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు విశిష్ట సత్కారం

## కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను అభినందించిన గవర్నర్

**మెదక్, అక్టోబర్ 6. మన నేషనలిస్ట్ ప్రతినిధి:**



మెదక్ జిల్లాలో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గవర్నర్‌ను శాలువా, మెమెం టోతో ఘనంగా సత్కరించారు. గవర్నర్ పర్యటనను పటిష్ట ప్రణాళికతో, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కార్యక్ర మాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లను అభినందిస్తూ, కలెక్టర్ ప్రతిమా సింగ్ సేవలను కొనియాడారు. అనంతరం ఏడుపాయల కార్యనిర్వహణ అధికారి, సిబ్బంది అమ్మవారి జ్ఞాపికను గవర్నర్‌కు అందజేసి సత్కరించారు.



# పీఆర్సీ ప్రకటించి వెంటనే అమలు చేయాలి

## సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి:

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**తూప్రాన్, అక్టోబర్ 6. మన నేషనలిస్ట్ ప్రతినిధి:**

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తూప్రాన్ మండల కేంద్రంలోని తపస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఆర్సీని ప్రకటించి వెంటనే అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని కోరారు. అలాగే జీఓ 25ను సవరించాలని, జీఓ 190ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమ్మె కాలపు వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, ప్రధాన కార్యదర్శి జాల సిద్దు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి రేఖా సుజాత, అర్చన, తూప్రాన్ మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా బాధ్యులు రాజు, మార్గం రాజు, తిరుణగారి నర్సింహులు, వాసు, రాములు, నరేందర్, శివం, శివంపేట మండల ప్రధాన కార్యదర్శి జెట్టి మల్లేశం, చేగుంట మండల అధ్యక్షులు రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్‌క్రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్

## లయన్ డాక్టర్ జానకిరామ్ కు ఘన సన్మానం

**తూప్రాన్, అక్టోబర్ 6. మన నేషనలిస్ట్ ప్రతినిధి:**



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా భారీ మెజారిటీతో విజయం సాధించిన లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ ను టాటా ఎఐఎ ఏరియా మేనేజర్ సంపత్ రెడ్డి, డెవలప్మెంట్ ఆఫీసర్ లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికై ప్రజాసేవకు మరింత విస్తృతంగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సన్మానం తనకు మరింత బాధ్యతను పెంచిందని, రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తెలిపారు.

# నా పాఠశాల.. నా విద్యార్థులు విద్యార్థులే ప్రథమం.. సేవే లక్ష్యం

100 శాతం హాజరుకు సొంత నిధులతో ప్రోత్సాహకాలు.. అదనపు పౌష్టికాహారం 19 ఏళ్లుగా ఒక్క సెలవు కూడా పెట్టకుండా పాఠశాలకు హాజరు

ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా జిల్లా స్థాయి అవార్డు.. పర్యావరణ మిత్ర పురస్కారం ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్న నర్సంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ. రామకృష్ణ

**నర్సంపేట, అక్టోబర్ 6, మన నేషనలిస్ట్:**

ప్రభుత్వ పాఠశాల అంటే కేవలం పాఠాలు చెప్పే ప్రదేశం కాదు.. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే విద్యాలయం. ఆ భావనను తన వృత్తిలో ఆచరణలో చూపిస్తూ.. పాఠశాలను తన సొంత పాఠశాలగా, విద్యార్థులను తన సొంత పిల్లలుగా భావిస్తూ సేవలందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఐ. రామకృష్ణ. వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన చేస్తున్న కృషి విద్యార్థుల హాజరు నుంచి పాఠశాల అభివృద్ధి వరకు విస్తరించింది. విద్యార్థులు క్రమం తప్పకుండా బడికి రావాలి.. బాగా చదువుకోవాలి.. ఆరోగ్యంగా ఎదగాలి.. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది. 100 శాతం హాజరే లక్ష్యందవిద్యార్థుల హాజరును కేవలం రిజిస్టర్‌లోని సంఖ్యగా చూడకుండా.. ప్రతి విద్యార్థి పాఠశాలకు ఎందుకు రావడం లేదో తెలుసుకునేందుకు రామకృష్ణ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విద్యార్థులను ప్రోత్సహిస్తే మిగిలిన వారిలోనూ స్ఫూర్తి కలుగుతుందనే ఆలోచనతో ప్రతి నెలా 100 శాతం హాజరు సాధించిన విద్యార్థులను గుర్తిస్తున్నారు. వారికి తన సొంత నిధులతో నగదు ప్రోత్సాహకాలు అందించడంతో పాటు ప్రశంసాపత్రాలతో అభినందిస్తున్నారు. ఒక విద్యార్థికి లభించిన ప్రోత్సాహకం మరో విద్యార్థికి స్ఫూర్తిగా మారేలా చేస్తున్నారు. హాజరు, క్రమశిక్షణ, సమయపాలన కూడా విద్యలో అంతర్భాగమేనని విద్యార్థులకు అర్థమయ్యేలా చేస్తున్నారు. విద్యార్థుల కోసం సొంత నిధులు విద్యార్థుల కోసం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా తన వంతుగా సొంత డబ్బును ఖర్చు చేయడం రామకృష్ణ సేవా భావానికి నిదర్శనంగా నిలుస్తోంది. విద్యార్థి పాఠశాలకు వస్తేనే తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను పొందగలడని.. బడికి వచ్చే అలవాటు ఏర్పడితేనే విద్యాభ్యాసం సక్రమంగా కొనసాగుతుందని ఆయన భావిస్తున్నారు.




అందుకే విద్యార్థుల హాజరు పెంపునకు వ్యక్తిగతంగా ప్రోత్సాహకాలు అందిస్తూ వారిలో చదువుపై ఆసక్తిని పెంచుతున్నారు. తల్లిదండ్రులతోనూ సమన్వయం చేస్తూ విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదనపు పౌష్టికాహారంపై శ్రద్ధ చదువుతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపైనా రామకృష్ణ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారానికి అదనంగా అవసరమైన సందర్భాల్లో తనవంతు సహకారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతున్నారు. విద్యార్థులు కేవలం తరగతి గదిలో కూర్చొని పాఠాలు వినడమే కాకుండా ఆరోగ్యంగా, ఆనందంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలన్నదే ఆయన ఆలోచనగా కనిపిస్తోంది. విద్యార్థుల అవసరాలను అడిగి తెలుసుకోవడం, వారి ఇబ్బందులను గుర్తించడం, వారికి అండగా నిలవడం ఆయన విధానంలో భాగమైంది. 19 ఏళ్లుగా సెలవు లేకుండా.. ఉపాధ్యాయ వృత్తిపై రామకృష్ణకు ఉన్న అంకితభావానికి ఆయన సేవా ప్రస్థానమే నిదర్శనం. 19 సంవత్సరాలుగా ఒక్క సెలవు కూడా పెట్టకుండా పాఠశాలకు హాజరవుతూ తన బాధ్యతను నిర్వర్తించడం ఆయన నిబద్ధతకు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తోంది. పాఠశాల అంటే ఉద్యోగానికి వెళ్లే ప్రదేశం కాదని.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతాయుతమైన వేదిక అని ఆయన ఆచరణలో చూపుతున్నారు. ర్యావరణంపై ప్రత్యేక మక్కువ విద్యార్థులకు పుస్తకాల్లోని విద్యతో పాటు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంలోనూ రామకృష్ణ ముందున్నారు. పాఠశాల ఆవరణలో బటర్‌ఫ్లై గార్డెన్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ఆసక్తిని పెంచుతున్నారు. పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా 2014లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'పర్యావరణ మిత్ర' అవార్డు అందుకున్నారు. పాఠశాల వాతావరణాన్ని విద్యార్థులకు ఆహ్లాదకరంగా, ప్రకృతికి దగ్గరగా తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషి పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

# అన్నదాత హరిగోస - వేసవిలో ఇంకా రానున్న కరువు

**పెన్ పహాడ్ అక్టోబర్ 6 మన నేషనలిస్ట్:**

ఎల్ నీనో ప్రభావంతో పాటు అప్రకటిత విద్యుత్ కోతలు ఎరువుల కొనుగోలుకు డిజిటల్ యాప్ పై అవగాహన లేని తో రైతులు హరి గోస పడుతున్నారు. ఎండుతున్న పంటలతో సాగు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుండడంతో వేసిన పంటలపై ఆశలకు నీళ్లు చల్లారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి కొరత తీవ్ర రూపం దాల్చింది ఎంతో కష్టపడి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వరి ఇతర పంటలు చేతికొచ్చే సమయంలో నీరు అందక ఎండిపోతున్నా భూములు, బీడు భూములు లాగా కనిపిస్తున్నాయి వాడిపోయిన పంట పొలాలే కనిపిస్తున్నాయి వేలకొద్దీ పెట్టుబడులు పెట్టిన రైతులు ఇప్పుడు పంటలు ఎండిపోతుంటే ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా కరెంటు వోల్టేజీ హెచ్చుతగ్గుల వల్ల ఖరీదైన మోటార్లు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతుండడంతో రైతులకు ఆర్థిక భారం పడుతుంది. వర్షా బావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటాయి అడపాదడపా వచ్చే కరెంటుకు బావులు ఎండిపోగా బోర్లు చుక్క నీరు కూడా పోయడం లేదు పంటను కాపాడుకోవడానికి రైతులు ఒకే పొలంలో ఐదు ఆరు కొత్త బోర్లు వేస్తూ మరింత అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు వందల అడుగుల లోతుకు వెళ్లిన నీరు బోర్లు పడకపోవడంతో రైతుల ఆశలు అడుగంటుతున్నాయి, తప్పని డిజిటల్ తిప్పలు యాప్ ద్వారా యూరియా కొనుగోలు భారం కాకుండా రైతులకు అండగా ఉండాల్సిన ఎరువుల పంపిణీ వ్యవస్థ కూడా శాపంగా మారింది, ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ డిజిటల్ పద్ధతుల ద్వారా యూరియా కొనుగోలు విధానం క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందుల కు దారితీస్తుంది, సాంకేతిక లోపాలు సర్వర్ డౌన్ కావడం యాప్లు సకాలంలో పనిచేయకపోవడంతో రైతులు గంటల తరబడి దుకాణాల ముందు వేచి ఉండాల్సి వస్తుంది, అవగాహన లేమితో నిరక్షరాశులయిన వృద్ధ రైతులకు స్మార్ట్ ఫోన్ యాప్ లను ఉపయోగించడం పెద్ద సవాలుగా మారింది పంటకు యూరియా వేయాల్సిన కీలక సమయంలో యాప్ తిప్పల వల్ల పంపిణీ ఆలస్యమై పంట దిగుబడి మరింత దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది,దుకాణాల ద్వారా యూరియా పంపిణీ చేయాలి రైతులకు యాప్ లేకుండా పాత పద్ధతిలోనే దుకాణాల ద్వారా అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు నిలిపివేసి నిరంతర విద్యుత్తు అందించాలని ఎండిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరాకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.. పెన్ పహాడ్ మండల్/ చెరుకుపల్లి నాగేశ్వరరావు



# మురిమడుగులో వైద్య శిబిరం.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 7అక్టోబర్ (మన నేషనలిస్ట్)**

మంచిర్యాల జిల్లా పరిధిలోని జన్నారం మండల వైద్యాధికారి డా. ఉమాశ్రీ ఆదేశానుసారం మంగళవారం మురిమడుగు గ్రామంలో , , సోమవాడలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వర పీడితులకు ,మలేరియా, డెంగ్యూ ఇలాంటి వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డా. గంగాదేవి. ఎంఎల్బిహెచ్,టి పోచయ్య. హెచ్ ఎ జి. సులోచన. హెచ్ ఎ(ఎఫ్),రాజేశ్వరి, భూమక్క ఆశలు పాల్గొన్నారు.



# సిలార్ మృత దేహానికి నివాళులర్పించిన పాలకుర్తి నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**



ఖమ్మం: నగరంలోని 21వ డివిజన్‌కు చెందిన ఎస్కే సిలార్ సాయబు అకాల మృతికి కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్, ఖమ్మం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు పాలకుర్తి నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం సిలార్ సాయబు నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సిలార్ సాయబు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే గోరేమియా, ఎస్కే సర్వర్, ఎస్కే అఫ్జల్, ఎస్కే సోహెల్, ఎస్కే షంషుద్దీన్, ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం స్వేరో కమిటీ కన్వీనర్‌గా కిషోర్ కుమార్

**మన నేషనలిస్ట్:**

ఏటూరునాగారం స్వేరో ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా సోమవారం ఏటూరునాగారంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ప్రకటించారు. ఏటూరునాగారం మండల కన్వీనర్‌గా కిషోర్ కుమార్, కో-కన్వీనర్‌గా వావిలాల రవితేజ నియమితులయ్యారు. ఇతర మండలాల కమిటీలు:- వాజేడు మండలం: కన్వీనర్‌గా అనంత్, కో-కన్వీనర్‌గా పాపారావు- కన్నాయిగూడెం మండలం: కన్వీనర్‌గా రాజబాబు, కో-కన్వీనర్‌గా వసంపల్లి లక్ష్మీనారాయణ- మంగపేట మండలం: కన్వీనర్‌గా ఉగ్గుమల్ల గణేష్, కో-కన్వీనర్‌గా జై భీమ్ రామ్మోహన్ కార్యక్రమంలో స్వేరో ఆత్మీయ సమ్మేళనం ములుగు కో-కన్వీనర్ బొట్ల ప్రశాంత్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.



# అప్పారావు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ, ఆర్థిక సాయం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్డు 28వ వార్డుకు చెందిన కోసూరి అప్పారావు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, కొట్టం శిరిషా రంజిత్ రెడ్డి, ప్రదుమ్న చారి, మిర్యాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపీ, అక్కినేపల్లి దేవయ్య చారి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్

**మన నేషనలిస్ట్: ములుగు,**

పోలీస్ శాఖలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు ప్రిలిమినరీ పరీక్ష వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, వరంగల్ ఉమ్మడి జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు ములుగు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కొమురయ్య, స్టడీ సర్కిల్ గౌరవ సంచాలకులు డాక్టర్ కె. జగన్ మోహన్ తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, డిగ్రీ మార్కులు, రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు. దరఖాస్తుతో జత చేయాల్సిన పత్రాలు: ఎస్సై, కానిస్టేబుల్ దరఖాస్తు అక్నాలెడ్జ్‌మెంట్, ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు, టీసీ, కులం, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆర్టీసీ కాలనీ, వడ్డేపల్లి, హనుమకొండలోని స్టడీ సర్కిల్‌లో అందజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ 06-10-2026 నుంచి ప్రారంభం కాగా చివరి తేదీ 10-10-2026 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉందన్నారు. వివరాలకు 91606 06862 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.



ప్రకటన

5-ఇన్‌స్పెక్టర్ (SI) & పోలీస్ కానిస్టేబుల్ (PC) ఉద్యోగాల
ఉచిత రెసిడెన్షియల్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ కోచింగ్
షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ - ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాంచ్

ష్ట ప్రభుత్వం పోలీస్ శాఖలో జారీ చేసిన సబ్-ఇన్‌స్పెక్టర్ (SI) మరియు
PC) ఉద్యోగ నియామకాలకు సంబంధించి, వరంగల్ ఉమ్మడి జిల్లాలోని
ు మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ వరకు ఉచి
కోచింగ్ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

చేసిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపిక విధానం

బంధనలు, రిజర్వేషన్ రోస్టర్/రిజర్వేషన్ నిష్పత్తి మరియు డిగ్రీలో సాధి
ారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ములుగు జిల్లా అధికారి కొముర
స్టడీ సర్కిల్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డా. కె.
పారు.

సమర్పించవలసిన పత్రాలు

స్టులకు దరఖాస్తు చేసిన అప్లికేషన్ / అక్నాలెడ్జ్‌మెంట్ ఫారం
కేట్

# 13 ఎల్ కాల్వ రీడిజైన్ చేయాలి బాధిత రైతుల విజ్ఞప్తి

**హుస్నాబాద్, మన నేషనలిస్ట్**

13 ఎల్ కాల్వకు సంబంధించి ఇరిగేషన్ అధికారులు, ఎమ్మార్వో మంగళవారం భూముల సర్వే చేపట్టేందుకు వచ్చారు. ఈ సందర్భంగా కాల్వ నిర్మాణంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ కోసం ఒకటి, రెండు గుంటల భూములు కలిగిన నిరుపేద కుటుంబాల భూములు, ఇంటి స్థలాలు కోల్పోయే పరిస్థితి ఉందని తెలిపారు. గతంలో కాల్వ తవ్వినా ఒక్క చుక్క నీరు కూడా రాక కాల్వలు పూడుకుపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రీడిజైన్ చేసే అవకాశం ఉన్నందున పేద రైతులకు నష్టం కలగకుండా కాల్వను మార్పు చేయాలని అధికారులను కోరారు. కాల్వ నిర్మాణంతో ఒక మందిరం (చర్చి) కూడా పూర్తిగా తొలగించే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు రైతుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మరియాల రాజిరెడ్డి, కొరిమి పితాంబరం, జాల జ్యోతికుమార్, జాల లక్ష్మయ్య, ఎస్. కోటేశ్వరరావు, బొజ్జ హరీష్, బొల్లి శ్రీనివాస్, గుర్రాల అరుణ, కూతాటి విజయభాస్కర్, ఇల్లందుల తిరుపతి, గొర్ల బాలయ్య, ఎం. కుమారస్వామితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# బీమాతో కుటుంబానికి ధీమా పాలకుర్తి సీఐ భరత్ సుమన్

**పాలకుర్తి, అక్టోబర్ 6(మన నేషనలిస్ట్):**

అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేది బీమా అని పాలకుర్తి సీఐ భరత్‌సుమన్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా బీమా చేసుకోవాలని సూచించారు. పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన పొర్ల మల్లయ్య ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. ఈ నేపథ్యంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తరఫున మల్లయ్య కుటుంబానికి రూ. 6.72 లక్షల బీమా చెక్కును సీఐ భరత్‌సుమన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు బీమా కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలిపారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని భవిష్యత్తు భద్రత కోసం ప్రతి ఒక్కరూ బీమా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ వినయ్‌గౌడ్, ఏజెంట్ గజ్జి రాజు, సర్పంచ్ చింతకింది అనిత తదితరులు పాల్గొన్నారు.



# రవాణా శాఖ యూనిట్ కార్యాలయంపై ఏసీబీ ఆకస్మిక సోదాలు

**మన నేషనలిస్ట్ బ్యూరో కోరుట్ల న్యూస్(అక్టోబర్ 06):**




కరీంనగర్ రేంజ్ అవినీతి నిరోధక శాఖ జగిత్యాల జిల్లా కోరుట్లలోని రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ. ఈ ఆకస్మిక తనిఖీలో కార్యాలయ రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, చలాన్లు, పెండింగ్ దరఖాస్తులు మరియు కార్యాలయ మొత్తం పనితీరును పరిశీలించగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లేని సమయంలో ఎన్. గిరీష్ కుమార్ అనే ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ డ్రైవింగ్ టెస్టులు నిర్వహించడం మరియు వాహనాల రిజిస్ట్రేషన్లను తనిఖీ చేయడం ఈ పరిశీలనలో వెలుగులోకి వచ్చింది.అధికారిక పనులు చేసిపెట్టేందుకు సిబ్బంది ఏజెంట్ల ద్వారా ప్రజల నుండి అదనపు నగదు వసూలు చేయడానికి పాల్పడుతున్నారని సామాన్య ప్రజలు చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి ఏజెంట్లు కార్యాలయంలోకి స్వేచ్ఛగా ప్రవేశిస్తూ, వారి పని పూర్తయ్యే వరకు ఆర్టీఏ కార్యాలయ సంబంధిత సిబ్బందితో లావాదేవీలు సాగిస్తున్నారు.రికార్డులు మరియు రిజిస్టర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడం కిందిస్థాయి ఉద్యోగుల పని మరియు వారికి కేటాయించిన విధులపై సరైన పర్యవేక్షణ లేదు. డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించే ప్రదేశం రవాణా శాఖ ప్రమాణాలకు అనుగుణంగా లేదు.డ్రైవింగ్ ట్రాక్ వద్ద ఎలాంటి సైన్ బోర్డులు లేవు అవకతవకలు గమనించబడ్డాయి అని ఏసీబీ అధికారులు వెల్లడించారు

# పరివేద అభివృద్ధికి అదనంగా రూ.10 లక్షలు -965 ఎకరాలకు సాగునీరు అందేలా కృషి రోడ్ల అభివృద్ధికి రూ.50 లక్షలు పరివేద--హుస్నాబాద్ రహదారికి రూ.1.70 కోట్లు

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం ఆయిల్‌పామ్ సాగుకు రైతులను ప్రోత్సహించాలి  మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మన నేషనలిస్ట్**

పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కోహెడ మండలం పరివేద గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. 16 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, త్వరలో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. 196 కొత్త రేషన్ కార్డులు, 281 మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం, 545 మంది రైతులకు రైతు భరోసా ప్రయోజనాలు అందనున్నట్లు వివరించారు. అలాగే రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్‌లైన్లు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కోసం కోట్లాది రూపాయలతో పనులు చేపట్టినట్లు తెలిపారు.రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను అభినందిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. 275 మంది సభ్యులకు 300 స్టీల్ పాత్రలను పంపిణీ చేశారు.పరివేద అభివృద్ధికి అదనంగా రూ.10 లక్షలు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నాటికి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి పరివేదలోని సుమారు 965 ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.50 లక్షలు, పరివేద--హుస్నాబాద్ రహదారి నిర్మాణానికి రూ.1.70 కోట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.రైతులు ఆయిల్‌పామ్, పట్టు, ఉద్యాన పంటల వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. పరివేదలో సుమారు 300 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామంలోని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# 8వ మహాపాదయాత్ర --- దర్శన తపనకు చేరువైన క్షణం  వైవి చౌదరి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

భద్రాచలం నుంచి తిరుమల శ్రీవారి సన్నిధి వరకు సాగిన ఎనిమిదవ మహాపాదయాత్ర...ఎన్నో రోజులుగా సాగిన ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో ప్రతి అడుగు ఒక సంకల్పం... ప్రతి అడుగులో ఒక ప్రార్థన... ప్రతి అడుగులోనూ "గోవిందా... గోవిందా..." అనే నామస్మరణే శ్వాసగా మారింది.అలసటను లెక్కచేయకుండా, కాళ్లకు వచ్చిన బాధను మరచి,మనసులో శ్రీవారిని నిలుపుకుని... పెదవులపై గోవింద నామాన్ని పలుకుతూ...అడుగు అడుగుగా తిరుమల కొండను అధిరోహించిన మహాపాదయాత్ర బృందం చివరకు పవిత్రమైన బేడి ఆంజనేయస్వామి సన్నిధికి చేరుకుంది.అక్కడ భక్తిశ్రద్ధలతో బేడి ఆంజనేయస్వామివారిని దర్శించుకుని, కొబ్బరికాయ సమర్పించి, హారతి ఇచ్చి  ఆ క్షణం...ఎన్నో రోజుల పాదయాత్రకు ఒక పవిత్రమైన మైలురాయిగా నిలిచిపోయింది.భద్రాచలం నుంచి మొదలైన అడుగులు...తిరుమల కొండపైకి చేరాయి.నడిచిన ప్రతి అడుగు స్వామివారికే అంకితం...పలికిన ప్రతి నామం స్వామివారికే సమర్పితం...చేసిన ప్రతి ప్రార్థన స్వామివారి దివ్య దర్శనం కోసమే!ఇక ఈ మహా పాదయాత్రలో మిగిలింది ఒక్కటే.ఆ ఏడుకొండల వాడి దివ్య మంగళ స్వరూపాన్ని కళ్లారా దర్శించుకోవడం!ఆ క్షణం కోసం మనసు పరితపిస్తోంది...ఆ దివ్య దర్శనం కోసం హృదయం ఉవ్విళ్లూరుతోంది..."ఎప్పుడు ఆ శ్రీవారి సన్నిధిలో నిలబడతామా...ఎప్పుడు ఆ దివ్య మంగళ స్వరూపాన్ని కళ్లారా చూస్తామా..."అనే ఆత్రుతతో ప్రతి హృదయం ఎదురుచూస్తోంది.ఇన్ని రోజుల పాదయాత్రకు పరమార్థం...ఇన్ని అడుగులకు గమ్యం...ఇన్ని ప్రార్థనలకు ఫలితం...ఆ శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య దర్శనమే!అడుగులు ముగిశాయి...నామస్మరణ కొనసాగుతోంది...పాదయాత్ర గమ్యాన్ని చేరింది.కానీ భక్తుల హృదయాల ప్రయాణం మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది...ఆ ఏడుకొండల వాడి దివ్య దర్శనం కోసం!గోవిందా... గోవిందా... గోవిందా! ఓం నమో వెంకటేశాయ!




# పల్లె పట్టణాలలో బతుకమ్మ సంబురాలు

**హైదరాబాద్: మన నేషనలిస్ట్**

పెత్తరమాస నుంచి ప్రారంభం ఇంటి ఇడుపులకు ఎర్రమట్టి అలుకులు, జాజు పూతలు, వాకిట్లో ముగ్గులతో సింగారించుకున్న తెలంగాణ పల్లెలు బతుకమ్మ ఆటపాటలకు సిద్ధమవుతున్నాయి. పాదాలకు పసుపు పారాణి అద్దినట్టు, పల్లె ముత్తైదువ సిగలో పూల సింగారం అల్లినట్లు, తంగేడు, గునుగు, మందారాలు, గడ్డిపూలు, బీరపూలు, కట్లపూలతో శోభాయమానమైన పండుగ వాతావరణం సాక్షాత్కరిస్తోంది. బతుకమ్మ అంటేనే ఒక జాతి సంస్కృతి, ఓ సాంప్రదాయం, ఓ జీవన విధానం.బతుకమ్మ అంటే బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అనే పదంలోనే 'బతుకు' ఉంది. బతుకును ఇచ్చే అమ్మను, ప్రకృతిని పూజించే పండుగ ఇది. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో గౌరమ్మను గుడిలా పేర్చి, ఆడబిడ్డలందరూ వలయంగా చేరి, చేతులు కలిపి, లయబద్ధంగా ఆడుతూ పాడే పాటల్లో తెలంగాణ జీవన తత్వశాస్త్రమే దాగి ఉంది. ఇది కేవలం పూల పండుగ కాదు, పల్లె తల్లుల ఆరుగాలం కష్టాన్ని మైమరిపించే పువ్వుల సందడిలో మరిచిపోయే ఆట.జీరబోయిన గొంతులో పల్లె వైవిధ్యాన్ని, మట్టి పరిమళాన్ని ఆలంబనగా చేసుకుని కోకిల గొంతులతో పాడే పాటల్లో నవీనతకు, ప్రాచీనతకు మధ్య వారధిలాంటి ఆటకు ప్రాణం పోస్తుంది. బతుకమ్మ పండుగ కోసం రకరకాల పూలు సేకరించినట్లుగానే, తరతరాల పాటలను కూడా సేకరించి భద్రపరుస్తారు. చిన్నా పెద్దా తేడా లేకుండా పాటకు అనుగుణంగా లయబద్ధంగా అడుగులు వేయడం ఇక్కడి పరిపాటి.తొలి పరిశోధకురాలు – డా. బండారు సుజాతా శేఖర్ తెలంగాణ సాంస్కృతిక వైభవమైన బతుకమ్మపై మొదటి పరిశోధకురాలిగా ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, సినీ గేయకర్త డా. బండారు సుజాతా శేఖర్ ముందు వరుసలో ఉంటారు. 'తెలంగాణ బతుకమ్మ పాటలు – సామాజిక, సాంస్కృతిక, భాషా పరిశీలన' అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తొలి పరిశోధన చేసిన ఘనత ఆమెదే. ఈ పరిశోధన కేవలం పాటల సేకరణ కాదు, తెలంగాణ జాతి ఆత్మను ఆవిష్కరించిన దస్తావేజు.16 సెప్టెంబర్, 1965న నల్లగొండ జిల్లా దేవరకొండలో జన్మించిన సుజాతా శేఖర్, వృత్తిరీత్యా ఆంగ్ల ఉపాధ్యాయినిగా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఓపెన్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ గా, ప్రభుత్వ పాఠ్యపుస్తకాల రచయితగా, దూరదర్శిని, మన టీవీ వంటి సంస్థల్లో విద్యా కార్యక్రమాల రూపకర్తగా ఆమె సేవలు చిరస్మరణీయం.బతుకమ్మ పాటల్లో సాంస్కృతిక విలువలు – సాహిత్య సొబగులుడా. సుజాతా శేఖర్ గారి పరిశోధన ప్రకారం బతుకమ్మ పాటలు ఒక సామాజిక విశ్వవిద్యాలయం. ఆ పాటల్లోని సాహిత్య సొబగులను, సాంస్కృతిక విలువలను విశ్లేషిస్తే –పల్లెలు, చెరువులు, ప్రకృతి: బతుకమ్మ పాటల్లో తెలంగాణ పల్లె బతుకుతుంది. "చెరువు కట్ట మీద గంగమ్మతల్లి, చేనుకాడ మల్లన్న దేవుడు" అంటూ ప్రకృతిని దైవంగా కొలిచే తత్వం కనిపిస్తుంది. పూలు కేవలం అలంకరణకు కాదు, ఔషధానికి, ఆహారానికి, జీవనానికి ఆధారం అని చెప్పే పాటలు ఉన్నాయి. తంగేడు పూలు కాలాన్ని సూచిస్తాయి, గునుగు పూలు ఆరోగ్యాన్ని సూచిస్తాయి. ఇది పర్యావరణ పరిరక్షణ పండుగ, ప్రకృతికి మనం చేసే కృతజ్ఞతా పూజ.ముత్తైదువలు  కుటుంబ వ్యవస్థ: బతుకమ్మ పాటల్లో అత్తా–కోడళ్ల అనుబంధం, ఆడబిడ్డల ఆత్మీయత, భర్తపై భార్య ప్రేమ, పుట్టింటిపై మమకారం వంటి కుటుంబ విలువలు పొందుపరచబడి ఉంటాయి. "అత్తగారింట్లో అన్నం తిన్నా, అమ్మగారింట్లో నీళ్లు తాగినా తీపే వేరు" అనే పాటలో ఆడబిడ్డ మనసులోని పుట్టింటి ప్రేమ, "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అనే పాటలో స్త్రీల ఐక్యత కనిపిస్తుంది. ఇది కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసే పండుగ.ఆటలు, లయ, భాషా సౌందర్యం బతుకమ్మ ఆట కేవలం ఆట కాదు, ఒక వ్యాయామం, ఒక యోగా. వలయాకారంలో తిరుగుతూ పాడడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుంది. పాటల్లోని భాష పల్లె పదాల పరిమళంతో గుబాళిస్తుంది. యాస, నుడికారం, సామెతలు, జాతీయాలు పాటల్లో జాలువారుతాయి. "ఏమేమి పువ్వొప్పునే బతుకమ్మా, ఏమేమి కాయొప్పునే" అనే ప్రశ్నలోనే ఒక కవిత్వం, ప్రకృతి పట్ల ఒక అన్వేషణ



ఉంది.బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలతో, తొమ్మిది రకాల కథలతో సాగుతుంది. ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు ప్రతి రోజుకు ఒక ప్రత్యేకత, ఒక పరమార్థం. చివరి రోజు సద్దుల బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేయడం అంటే, ప్రకృతిలోంచి వచ్చిన పూలను తిరిగి ప్రకృతికే అర్పించడం. ఇది తెలంగాణ ప్రజల వినయానికి, కృతజ్ఞతకు, "ఇచ్చి పుచ్చుకునే" తత్వానికి నిదర్శనం.నేడు బతుకమ్మ తెలంగాణకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, దుబాయ్ వంటి దేశాల్లో కూడా తెలంగాణ ఆడబిడ్డలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడుతున్నారు. దీనికి కారణం బతుకమ్మలోని విశ్వజనీనత. కులమతాలకు అతీతంగా, అందరినీ కలుపుకునే, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్న...

# హ్యాండ్ పంపులు రిపేరు చేపిస్తున్న సర్పంచ్.

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

మంగళవారం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బీసీ కాలనీలో హ్యాండ్ పంపు కొండలు ఇంటి ముందు హ్యాండ్ పంపులు రిపేరు చేయడం జరిగింది, మరియు బీసీ కాలనీలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా బ్లీచింగ్ చల్లడం కాలువలు తీయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పీ అనురాధ, హ్యాండ్ పంపు మెకానిక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..ఏదులాపురం మున్సిపాలిటీలో 37 కుటుంబాలకు ఆర్థిక సాయం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

ఏదులాపురం: పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో సెప్టెంబర్ నెలలో మృతి చెందిన వారి కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున మొత్తం 37 కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటునిచ్చారు. ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ హాజరై బాధిత  కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో.. పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వంలో విలీనం జరగాలన్న, కార్మిక హక్కులు కాపాడాలన్న ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ గెలిపించాలి...

## ఎస్ .బాబు  ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు...

**(మన నేషనలిస్ట్) అక్టోబర్ 06, పినపాక**

**ప్రతినిధి.మణుగూరు:**

ప్రభుత్వ విలీనం మరియు ఉద్యోగ భద్రత, కార్మిక హక్కులు పరిరక్షణ పరిరక్షించబడాలంటే, ఆర్టీసీ మనుగడ కొనసాగాలంటే రేపు 9వ తేదీ జరగబోయే ఆర్టీసీ ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్, టీఎంయూ, ఎన్ఎంయు, జేఏసీ కూటమిని గెలిపించాలనీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు పిలుపునిచ్చారు మంగళవారం నాడు మణుగూరు ఆర్టీసీ డిపో దగ్గర ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్( జెఎసి) కూటమి ఆధ్వర్యంలో 9వ తేదీ జరుగు ఆర్టీసీ ఎన్నికల ప్రచారాల్లో భాగంగా మంగళవారం నాడు మణుగూరు డిపో ఎదుట గేట్ మీటింగ్ నిర్వహించారులి. ముందుగా ఉద్యమంలో అమరుడైనటువంటి శంకర్ గౌడ్ కు పూలమాలవేసి నాయకులు ,కార్మికులు, ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మణుగూరు బస్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు,నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మౌలానా హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక సంవత్సరాలుగా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. 2019 నుండి ఆర్టీసీలో ఎన్నికలులేవు. గత పది సంవత్సరాల గా ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరించిందని, ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల ఎంప్లాయిస్ యూనియన్ టిఎంయూ, ఎన్ఎంయు జేఏసీగా ఏర్పాటు చేసి కార్మికుల పక్షాన నిలబడి మూడు రోజులు సమ్మె చేసి ప్రభుత్వాన్ని మెడలు వంచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పిఆర్సి అమలు చేస్తామని 2021 వేతన సవరణ అంశాన్ని ఒప్పించడం జరిగిందన్నారు. కార్మికుల పక్షాన నిలబడి న ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ గెలిస్తే ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారతారని వారికి ఇవ్వాల్సిన పిఆర్సి వేతనం ఒప్పందాల అమలు చేయబడుతుందని దురుద్దేశంతో కావాలని గతంలో ఆర్టీసీని దివాలా తీయించి, ఆర్టీసీ కార్మికులు అనేకమంది మరణానికి కార్మిక కారణమైన అశ్వద్ధామ రెడ్డిని కలుపుకొని టీ డబ్ల్యూ యు గా ఏర్పాటు చేసి యూనియన్ గెలిపించాలని కుటిల రాజకీయాలు చేస్తున్న టీ డబ్ల్యూ యు, లాంటి సంఘాలను కార్మికులు గమనించాలని కార్మికులు ఎన్ని ప్రయత్నాలు చేసిన కార్మికులు తమ ఉద్యోగ భద్రత హక్కుల సాధన కోసం పనిచేసే వాళ్ళని గుర్తించి ఓటు వేయాలని గుర్తు చేశారు. రాత్రికి రాత్రే సంఘాలను మార్చే పేర్లను మార్చి జేఏసీలుగా ఏర్పాటు చేసి కార్మికుల సమస్యల పట్ల గెలిపించాలని ముందుకు వస్తున్నటువంటి యూనియన్లనే కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ వారి హక్కుల కోసం వాటి సాధన కోసం పని చేసే -ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గుర్తు బస్సు..  ఖమ్మం రీజినల్ గుర్తు (ఎన్ఎంయు)కాకడ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు స రెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పి అప్పారావు ,జి ఎస్ నారాయణ,లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కందుల భాస్కర్ ఎన్ఎంయు నాయకులు ఎల్ ఆర్ కే రావు, కె ఎస్ పాల్ సీఎం కృష్ణ  సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్ ,సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్ ,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల బిక్షం,కోశాధికారి కొత్తపల్లి సీతారాములు మణుగూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ నాయకులు కె.మల్లికార్జున్, పవన్, మధు,మురళి, ఎం ఆర్ సి రావు, వైవి రావు, పి. ప్రసాద్, ఎస్ఎంఎస్ రావు. యాకూబ్ లింగస్వామి, ఎస్ కే సర్వర్, సోది కుటుంబరావు ఎస్ డి ఉమర్, తదితరులు పాల్గొన్నారు అనంతరం ఆర్టీసీ కార్మికులను ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ నాయకులు ఓట్లు అభ్యర్థించారు.



# చదువుతోపాటు పౌష్టికాహారం అందించాలి
# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
## ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా, అక్టోబర్ 6 (మన నేషనలిస్ట్):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, పాఠశాల మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.లింగాల ఘణపురం మండలం వడ్డీచర్ల గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను మంగళవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, సరుకుల నిల్వ గది, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, వారికి అందుతున్న సౌకర్యాలపై ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.15 బెంచీలు అందిస్తాం పాఠశాలలో విద్యార్థులకు సరిపడా బెంచీలు లేని విషయాన్ని కలెక్టర్ గుర్తించారు. వెంటనే 15 బెంచీలు అందిస్తామని తెలిపారు. కొన్ని తరగతి గదుల్లో తలుపులు, కిటికీలు దెబ్బతిన్నట్లు గుర్తించి, వాటి మరమ్మతులకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రతిపాదనలు అందిన వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.భోజనంలో నాణ్యత తప్పనిసరి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని కలెక్టర్ సూచించారు. మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పరిశుభ్రతపై ఆదేశాలు పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో



చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ఖాళీగా ఉన్న గదులను శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు.ఏకరూప దుస్తులపై ఆరా విద్యార్థులు సాధారణ దుస్తుల్లో ఉండటాన్ని గమనించిన కలెక్టర్.. వారికి ఏకరూప దుస్తులు అందించారా లేదా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఏకరూప దుస్తులు ధరించేలా చూడాలని, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు.పాఠశాలలో పనిచేస్తున్న ఆయా ఆరోగ్య పరిస్థితిని కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కంటి చూపు ఎలా ఉందని ప్రశ్నించగా బాగానే ఉందని ఆమె తెలిపారు.ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, పంచాయతీ కార్యదర్శి రమ్య, సర్పంచ్ సి.హెచ్. కార్తీక్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ ఉప సర్పంచ్ లు...

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...

-ఎమ్మెల్యే పాయంకు ధన్యవాదాలు తెలిపిన ప్రజా ప్రతినిధులు...

**(మన నేషనలిస్ట్) అక్టోబర్ 06, పినపాక ప్రతినిధి.**

మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 25 లక్షల రూపాయలతో టిడిపి సెంటర్ నుండి బి.నారాయణ ఇంటి వరకు ఇరువైపుల సైడ్ డ్రైనేజీలు నిర్మాణ పనులను పరిశీలించిన సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు ఎదలపల్లి శారద. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగంగా గ్రామాల్లో రోడ్లు మరియు సైడ్ డ్రైనేజీల నిర్మాణాలకి లక్షల రూపాయల నిధులను కేటాయించి గ్రామాల అభివృద్ధికి ప్రగతి బాటలు వేస్తున్న ప్రజానాయకుడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీల అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలియజేసినారు. అలాగే పనులను నాణ్యత ప్రమాణాలతో చేయాలని కాంట్రాక్టర్కు సూచన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల కోసం నున్న మాధవరావు చేసిన సేవలు చిరస్మరణీయం
# కార్మిక ఉద్యమానికి ఆయన సేవలు స్ఫూర్తిదాయకం
## ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ నాయకుల ఘన నివాళి

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

ఖమ్మం: దివంగత కార్మిక నాయకులు, ఇండియన్ మినీ ట్రాలీ యూనియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నున్న మాధవరావు సంస్మరణ సభను ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం పొట్టి మార్కెట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ అధ్యక్షులు కొత్త సీతారాములు సభాధ్యక్షత వహించారు.ముందుగా నున్న మాధవరావు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి మాట్లాడుతూ, నున్న మాధవరావు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నిబద్ధత కలిగిన కార్మిక నాయకుడని కొనియాడారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.మార్కెట్ ఛైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నున్న మాధవరావు పనిచేశారని, కార్మికుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందుండేవారని గుర్తుచేశారు. ఆయన సేవలు కార్మిక వర్గానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు.జిల్లా ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ అధ్యక్షులు కొత్త సీతారాములు మాట్లాడుతూ, నున్న మాధవరావు కార్మిక ఉద్యమానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్మికుల ఐక్యత కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ సంస్మరణ సభలో ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్, సి ఐ టి యు, ఐ ఎఫ్ టి యు, బిఆర్ఎస్కెవి, టీయుసిఐ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొని నున్న మాధవరావు సేవలను స్మరించుకున్నారు. ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎ జలీల్ దడవాయి సంఘం అధ్యక్షులు నీలం రాజేష్, ఆటో మోటార్ రంగం జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, సిఐటియు నాయకులు తుమ్మ విష్ణు, బండారు యాకయ్య, కళ్యాణం వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాసరావు, టీయుసిఐ నాయకులు రామయ్య, శ్రీను, కనకం బద్రయ్య తదితరులు నున్న మాధవరావు కార్మిక సేవలను కొనియాడారు.వ్యాపార వర్గాల తరపున దిగుమతిశాఖ అధ్యక్షులు వద్దే వెంకటేశ్వర్లు, కార్యదర్శి యర్రా అప్పారావు మాట్లాడుతూ, కార్మికులు, వ్యాపార వర్గాల మధ్య సత్సంబంధాల కోసం నున్న మాధవరావు చేసిన కృషిని గుర్తుచేశారు.కార్యక్రమంలో మినీ ట్రాలీ వర్కర్స్ నాయకులు సాడే శంకర్, మాటేటి రవి, ఏఎం రెడ్డి, బాహుబలి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.అలాగే దడవాయి సంఘం ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ నాయకులు, ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ హమాలీ ఎఫ్ సీఐ నాయకులు రవి, వీరేష్, సివిల్ సప్లై హమాలీ బృందం, గాంధీచౌక్ హమాలీ యూనియన్ నాయకులు గురవయ్య ముఠా, ఎల్లయ్య ముఠా, కోల్డ్ స్టోరేజ్ హమాలీ నాయకులు మదార్, అక్బర్ తదితరులు హాజరై నున్న మాధవరావు కి ఘన నివాళులర్పించారు.కార్మికుల కోసం జీవితాన్ని అంకితం చేసిన నున్న మాధవరావు గారి సేవలు చిరస్మరణీయం"




# రెండేళ్లుగా పరారీలో ఉన్న హత్యాయత్నం కేసు ప్రధాన నిందితుడి అరెస్ట్
## 14 రోజుల రిమాండ్ చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు సీఐ కె. లక్ష్మీ నారాయణ

**మన నేషనలిస్ట్ బ్యూరో కోరుట్ల న్యూస్ (అక్టోబర్ 06):**

కోరుట్ల పట్టణంలో 2024లో జరిగిన ఓ హత్యాయత్నం కేసులో రెండేళ్లుగా పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని పోలీసులు ఎట్టకేలకు మంగళవారం అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో బస్టాండ్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని, కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు .వివరాల్లోకి వెళితే 2024 జూన్ 24వ తేదీ రాత్రి కోరుట్ల పట్టణంలోని గాంధీ రోడ్‌లో పాత కక్షల నేపథ్యంలో పొగుల రాజేష్ అనే వ్యక్తిపై కొందరు పథకం ప్రకారం దాడి చేసి హత్యకు యత్నించారు ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇప్పటికే ఏ-2 నుంచి ఏ-6 వరకు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితుడైన (ఏ-1) ఠాకూర్ వినయ్ సింగ్ (31)అప్పటి నుంచి పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నాడు.ఈ క్రమంలో కోరుట్ల సీఐ కె. లక్ష్మీ నారాయణకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై జి. శ్యామ్ రాజ్ తన సిబ్బందితో కలిసి మంగళవారం తెల్లవారుజామున కోరుట్ల బస్ స్టాండ్ వద్ద చాకచక్యంగా వ్యవహరించి వినయ్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో పంచనామా నిర్వహించారు. అనంతరం అతడిని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.నేరాలు చేసి ఎంతకాలం దాక్కున్నా అంతిమంగా చట్టం ముందు నిలబడక తప్పదని పోలీసులు హెచ్చరించారు. నేరస్తులు ఎక్కడ ఉన్నా సాంకేతిక ఆధారాలతో పట్టుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ఏదైనా నేర సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.కాగా, చాలా రోజులుగా పరారీలో ఉన్న ఈ ప్రధాన నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న కోరుట్ల సీఐ, ఎస్సై మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీప్రత్యేకంగా అభినందించారు.




# 8 వేల మెగావాట్ల అదనపు భారం.. అయినా విద్యుత్ కోతలు లేవు
# జలవిద్యుత్ ఉత్పత్తి 4 వేల మెగావాట్లు తగ్గినా నిరంతర సరఫరా
## రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 20 వేల మెగావాట్లకు పెరిగింది
## గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ అందిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మన నేషనలిస్ట్ పులిచింతల అక్టోబర్ 6**

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతో పాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా నిరంతర సరఫరా చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లకు చేరిందని చెప్పారు. గతంలో ఇదే సమయంలో డిమాండ్ 15 వేల మెగావాట్లుగా ఉండేదన్నారు.నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని, దీంతో మొత్తం 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడిందని భట్టి విక్రమార్క తెలిపారు. అయినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు.పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి మంగళవారం భట్టి విక్రమార్క పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టుల యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థితిలోనే ఉన్నాయని, అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో లేకపోవడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందని వివరించారు. వర్షాభావ పరిస్థితులు, పెరుగుతున్న ఎండల తీవ్రత ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు .గృహ వినియో గదారులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెరిగే డిమాండ్‌ను థర్మల్ పవర్ ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. ప్రజలు విద్యుత్ సరఫరాపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కర్ణాటకలో పీక్ విద్యుత్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లుగా ఉండగా, తెలంగాణ లోనూ ప్రస్తుతం అదే స్థాయికి చేరిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పీక్ డిమాండ్ సుమారు 12 వేల మెగావాట్లుగా ఉందన్నారు.నీటిని పొదుపుగా వినియోగించాలి :రాబోయే రోజుల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని భట్టి విక్రమార్క తెలిపారు. తదుపరి వర్షాకాలం వరకు అందుబాటులో ఉన్న నీటిని మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందిని ఆయన అభినందించారు.27 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ :రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ అందించే పథకానికి సంబంధించి సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో అత్యాధునిక సదుపాయాలతో పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున కేటాయిస్తున్నట్లు వివరించారు. ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించేలా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.



### అన్ని వసతులతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల
# మిర్యాలగూడలో స్థల పరిశీలన చేసిన కలెక్టర్ బి. చంద్రశేఖర్

**మన నేషనలిస్ట్ మిర్యాలగూడ అక్టోబర్ 6**

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో పాఠశాలలో 2,500 మంది విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.మిర్యాలగూడ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం గ్రామంలోని సర్వే నంబర్ 214లో సుమారు 20 నుంచి 25 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి అనువైన స్థల వివరాలతో పాటు లేఅవుట్లు,భూ రికార్డులను సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.సంబంధిత రికార్డులను పూర్తిగా పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2,500 మంది విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులు, డార్మెటరీలు,కిచెన్,డైనింగ్ హాల్,ల్యాబ్‌లు,లైబ్రరీ,క్రీడా మైదానాలు తదితర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్పొరేట్ తరహాలో అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలలను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు.కలెక్టర్ వెంట మైనింగ్ ఏడి రవికుమార్, ఆర్ఐలు రామకృష్ణ, కృష్ణయ్య, డిప్యూటీ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి, సర్వేయర్లు శ్రీనివాస్, సైదులు,నరసింహ తదితరులు ఉన్నారు.



# తెలంగాణలో రికార్డు స్థాయిలో సన్నాల సాగు... అయినా బగ్గు మంటున్న బియ్యం ధరలు.. కారణమేమిటి...

**(మన నేషనలిస్ట్) అక్టోబర్ 06, పినపాక ప్రతినిధి.**

మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా తయారైంది సామాన్యుల పరిస్థితి. ఇప్పటికే ఉప్పులు, పప్పులు, వంట నూనెలు ఆకాశాన్ని తాకుతుండగా.. బియ్యం ధరలకు కూడా రెక్కలు వచ్చాయి. ఓపెన్ మార్కెట్‌లో గత మూడు, నాలుగు నెలల్లోనే బియ్యం ధరలు భారీగా ఎగబాకాయి. నిన్న మట్నన్నటి వరకు కిలో బియ్యం రూ.45-50 మధ్య ఉండగా.. ఇప్పుడు రూ.75- 80 దాకా పెరిగాయి. తెలంగాణలో రికార్డు స్థాయిలో సన్నాల సాగు ఉన్నా బియ్యం ధరలు మాత్రం తగ్గేదేలే అంటూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. అందుకు పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.తెలంగాణలో పండే తెలంగాణ సోనా, ఎమీ, ధీూ వంటి నాణ్యమైన సన్న రకాలకు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది. అక్కడి వ్యాపారులు నేరుగా తెలంగాణలోని నల్లగొండ, నిజామాబాద్, ఖమ్మం వంటి జిల్లాలకు వచ్చి రైతుల వద్ద అధిక ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేసి ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలకు తరలిస్తున్నారు. దీనివల్ల స్థానిక మార్కెట్‌లో బియ్యం లభ్యత తగ్గి ధరలు పెరుగుతున్నాయి.ఇక తెలంగాణ ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 అదనపు బోనస్ ప్రకటిస్తుండటం, పాఠశాలలు, రేషన్ షాపులకు సన్నబియ్యం సేకరిస్తుండటంతో రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఎక్కువ ఇస్తున్నారు. దీనివల్ల ప్రైవేట్ మిల్లర్లు, ఓపెన్ మార్కెట్ వ్యాపారులకు లభించే సన్న ధాన్యం కోటా తగ్గిపోయింది. రైతులకు గిట్టుబాటు ధర లభించడం సానుకూల పరిణామమే అయినా.. బహిరంగ మార్కెట్‌లో సన్న ధాన్యం క్వింటాలు ధర దాదాపు రూ3,200 నుండి రూ.3,300 పైచిలుకు పలుకుతోంది. దీనికి తోడు రవాణా, మిల్లింగ్, ప్యాకింగ్, జీఎస్‌టి, విద్యుత్ ఛార్జీలు తోడవడంతో చివరకు వినియోగదారుడికి చేరేసరికి కిలో బియ్యం ధర రూ. 75 నుంచి రూ. 85 వరకు చేరుతోంది. వాతావరణ మార్పులు, ఎల్-నినో ప్రభావం కూడా బియ్యం ధరలపై పడిందని నిపుణులు చెబుతున్నారు. రానున్న పంట దిగుబడి కొంత తగ్గే అవకాశం ఉందన్న వార్తలతో హోల్‌సేల్ వ్యాపారులు, ప్యాకింగ్ కంపెనీలు సన్న బియ్యాన్ని ముందుగానే పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఈ ముందస్తు కొనుగోళ్ల వల్ల మార్కెట్‌లో కృత్రిమ కొరత ఏర్పడి ధరలు మరింత పెరిగాయి. ప్రభుత్వ కస్టమ్ మిల్లింగ్ కింద సేకరించిన ధాన్యంలో కొన్ని మిల్లుల వద్ద అక్రమాలు జరగడం, నాణ్యమైన బియ్యం పక్కదారి పట్టడం కూడా లభ్యతను దెబ్బతీసింది. మరోవైపు రైస్ మిల్లర్లు పాత అప్పుల బకాయిల విధానాన్ని పక్కనపెట్టి క్యాష్ అండ్ క్యారీ నిబంధన పెట్టడంతో రిటైలర్లు తమ లాభాల మార్జిన్‌ను పెంచి బియ్యాన్ని విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త పంట పూర్తిస్థాయిలో మార్కెట్‌లోకి రావడం, ప్రభుత్వం కృత్రిమ కొరత సృష్టించే నిల్వలపై తనిఖీలు చేపట్టడం ద్వారా మాత్రమే ధరలు తిరిగి అదుపులోకి వచ్చే అవకాశం ఉందని వ్యాపార నిపుణులు అంచనా వేస్తున్నారు.



# దసరా కానుకగా పారిశుధ కారికులకు దుసుల పపిణీ

**చదూరు మడల ఆగసు 6**

దసరా పడుగను పురసరిచుకుని నలొడ జిలా చదూరు మునిపాలిటీ ఆధరలో మునిపాలిటీలో విధులు నిరహిసున పారిశుధ కారికులకు దుసులను పపిణీ చేశారు.ఈ సదరగా మునిపల్ చైరన్ డా. కోడి శీనివాసులు మాటాడుతూ.. చదూరు పటణాని పరిశుభగా ఉచడలో పారిశుధ కారికుల సేవలు ఎతో కీలకమని అనారు. పడుగ సదరగా వారికి దుసులు అదిచడ సతోషగా ఉదని, పారిశుధ కారికుల సక్షేమానికి మునిపాలిటీ ఎలపుడూ పాధానత ఇసుదని తెలిపారు.మునిపల్ కమిషనర్ ఎల్. మలేశ మాటాడుతూ.. పారిశుధ కారికులు పతిరోజూ అకితభావతో విధులు నిరహిసూ పజలకు మెరుగైన పారిశుధ సేవలు అదిసునారని కొనియాడారు. వారి సేవలను గురిచి పడుగ సదరగా దుసులు పపిణీ చేసినటు తెలిపారు.కారకమలో మునిపల్ వైస్ చైరన్ భూతరాజు దశరథ, కౌనిల్ సభులు బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడి, కొనెడి మధు, కోడి సుష వెకన, కలిమికొడ పారిజాత జనారన్,కటక రమేష్, కో-ఆపన్ సభులు షేక్ ఖలీల్, కలెట చదకళ మారయ, మేనేజర్ జి. రాములు,సీనియర్ అసిసెట్ ఏ. సాయిభారదాజ్, జూనియర్ అసిసెట్ ఏ. జగన్,వార్ ఆఫీసర్ జి. శీరాములు,బి.సాయిరా, ఎనిరానెటల్ ఇజనీర్ ఎ. అరవిద్ రెడి, బిల్ కలెకరు,పారిశుధ సిబది, మునిపల్ సిబది పాలొనారు.




# పీహెచ్‌సీ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
## డెంగ్యూ నివారణకు పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయాలి: కలెక్టర్ బి.చంద్రశేఖర్

**మన నేషనలిస్ట్ వేములపల్లి అక్టోబర్ 6**

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రి పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ వివరాలు, రోగుల రిజిస్ట్రేషన్, డెంగ్యూ, పాము కాటు కేసులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, డ్రగ్స్ రిజిస్టర్ తదితరాలను పరిశీలించారు.ఆసుపత్రిలో ఎదురవుతున్న సమస్యలు, నమోదవుతున్న కేసుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జలుబు, దగ్గు తదితర సీజనల్ వ్యాధుల కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్లు వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు.ఆశా కార్యకర్తలు ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి అని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆశా కార్యకర్త తమ డైరీలో ప్రజల ఆరోగ్య సమస్యలు, గర్భిణులు, ఇతర ముఖ్యమైన వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. గర్భిణులను అవసరమైన సమయంలో ఏరియా ఆసుపత్రికి తరలించేలా ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి అవకాశం లేకుండా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణకు పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్య దర్శులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక పారిశుధ్య కార్య క్రమాలు నిర్వహించాలని వైద్యాధికారిని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన



కల్పించాలని కలెక్టర్ అన్నారు. నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించేలా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రజలకు, అర్హులైన బాలికలకు అవగాహన కల్పించి వ్యాక్సిన్ వేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .పీహెచ్‌సీలోని అన్ని రిజిస్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ తనిఖీలో తహసిల్దార్ హేమలత, ఇంచార్జ్ ఎంపీడీవో జ్యోతి, హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి. సుచరిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్. ప్రవీణ్, సూపర్వైజర్ శాంతమ్మ, రికార్డ్ అసిస్టెంట్ బి. సోములు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**చండూరు మండలం అక్టోబర్ 6**

మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించారు.మంగళవారం నల్గొండ జిల్లా చండూరులో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై అవార్డులను అందజేసి ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి,నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. యాదగిరి, మండల విద్యాధికారి ఊట్కూరు సుధాకర్ రెడ్డి, తుమ్మలపల్లి సర్పంచ్ బోయపల్లి రాజేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్షులు, ఎంఆర్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు : రావిరాల అరుణ (స్కూల్ అసిస్టెంట్--తెలుగు),ఎస్.కె. మజీద్ (స్కూల్ అసిస్టెంట్--తెలుగు),అనిల్ కుమార్ (స్కూల్ అసిస్టెంట్--ఇంగ్లీష్), కే. సత్యవతి (ఎస్జీటీ), ఎన్. అనిత (ఎస్జీటీ), బి. చైతన్య (ఎస్జీటీ), కే. శరత్ బాబు (ఎస్జీటీ), జి. శ్రీనివాసులు (ఎస్జీటీ), కె. అనిత (ఎస్జీటీ), ఆర్. చౌకీసింగ్ (ఎస్జీటీ), ఆరంజ్యోతి (కేజీబీవీ).అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు భవిష్యత్తులోనూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తామని వారు తెలిపారు.



# కోరుట్ల 132కేవీ సబ్ స్టేషన్ పరిశీలన నోడల్ అధికారి కె .వెంకట రమణ
## 132 కేవీ పోచంపాడ్ రింగ్ క్లోజ్‌తో విద్యుత్ సరఫరాకు మరింత బలోపేతం

**కోరుట్ల, మన నేషనలిస్ట్**

కోరుట్ల 132 కేవీ సబ్ స్టేషన్ విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించిన నోడల్ అధికారి కె. వెంకట రమణ132 కేవీ పోచంపాడ్ రింగ్ క్లోజ్‌తో విద్యుత్ సరఫరాకు మరింత బలోపేతం చేసి వినియోగ దారులకు,నిరంతర విద్యుత్ అందించేలా చర్యలు చేపడుతున్నట్లు టీజీ ఎన్‌పీడీసీఎల్ నోడల్ అధికారి, సీ ఈ ఐపీసీ డ ఆర్ఏసీ కె. వెంకట రమణ తెలిపారు. మంగళవారంకోరుట్ల పట్టణ 132 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ లోడ్లు, పరికరాల పనితీరు, సరఫరా స్థిరత్వం తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం 132 కేవీ పోచంపాడ్ రింగ్‌ను విజయవంతంగా క్లోజ్ చేయడాన్ని పరిశీలించారు. 132 కేవీ రింగ్ క్లోజ్ కావడం తో కోరుట్ల పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా మారడం, ప్రత్యామ్నాయ సరఫరా అందుబాటులోకి రానుందన్నారు. పెరుగు తున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, విద్యుత్ మౌలిక వసతుల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని నోడల్ అధికారి అధికారుల కు సూచించారు. సాంకేతిక లోపాలు తలెత్తిన స్పందించి విద్యుత్ సరఫరా త్వరితగ తిన పునరుద్ధరించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపరచడంతో పాటు వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు చేపడుతు న్న పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఈ మధుసూదన్, ఏడీఇ ఆడెపు భూమేశ్వర్, కోరుట్ల ఏ ఇ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు .



# రైతులకు ఇబ్బందులు లేకుండా పెసర కొనుగోళ్లు చేపట్టాలి
## మార్కెట్ను సందర్శించిన రైతు సంఘం నేతలు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

ఖమ్మం అర్బన్ : రైతులకు ఇబ్బందులు లేకుండా మార్కెఫెడ్ ఆధ్వర్యంలో పెసర కొనుగోళు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలిపారు. రైతు సంఘం బృందం మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ను -సందర్శించి పెసర పంట కొనుగోళ్లను పరిశీలించి రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెసర పంట కొనుగోలు చేస్తున్నారని మార్కెట్కు వచ్చామని కానీ గోనే సంచులను అధికారులు ఏర్పాటు చేయడం లేదని రైతు సంఘం నాయకులకు తెలిపారు. ఈ -సందర్భంగా దొండపాటి రమేష్ మాట్లాడుతూ పెసర కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి కొర్రీలు, ఇబ్బందులు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు సమస్యలు లేకుండా అధికారులు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శిని కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు -మిడికంటి వెంకటరెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, సుదర్శనరెడ్డి, వెన్నా భాస్కర్, మాచర్ల శంకర్ పాల్గొన్నారు.



# తెలంగాణ రెడ్డి సంఘం కార్యదర్శిగా కొలను జగ్జీవన్ రెడ్డి నియామకం .

**శంషాబాద్. . అక్టోబర్ 6 . మన నేషనలిస్ట్. .**

రెడ్డి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా శంషాబాద్ కు చెందిన కొలను జగ్జీవన్ రెడ్డిని నియమించారు . ఈ మేరకు తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షుడు బద్దురీ వెంకటేశ్వర్ రెడ్డి. , ప్రధాన కార్యదర్శి కొట్టం మధుసూదన్ రెడ్డి నియామక ఉత్తర్వులను ఆయనకు అందజేశారు . గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ పట్టణానికి చెందిన కోలను జగ్జీవన్ రెడ్డి నీ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు . ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు . ఈ సందర్భంగా జగ్జీవన్ రెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన రెడ్డి సంఘానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు . రెడ్డి సంఘం సభ్యుల సంక్షేమం కోసం సంఘం పటిష్టం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు . రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత ఉధృతం చేసి ప్రతి సభ్యుడికి సేవలు అందే విధంగా చొరవ తీసుకుంటానని తెలిపారు . రెడ్డి కుల సోదరులందరూ సంఘం కార్యకలాపాలలో పాలుపంచుకునే విధంగా కిందిస్థాయి నుండి అందరిని కలుపుకొని పనిచేస్తానని జగ్జీవన్ రెడ్డి తెలిపారు . రాష్ట్ర రెడ్డి సంఘం సేవలను ప్రతి సభ్యుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు .




# దారం కుమారస్వామి పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం.

**తొర్రూర్ అక్టోబర్ 06 (మన నేషనలిస్ట్)**

లయన్స్ క్లబ్ ఆఫ్ తోరుర్.. వారి ఆధ్వర్యంలో సమాజం లో ఇక చాలు అనే పదం రాదు అనే,ఒక్కపదంఅన్నం,అన్నం విషయం లో మాత్రమే ఇక చాలు అంటారు . త్రాగే నీరు చాలు అంటారు... అన్నం పర బ్రహ్మ, స్వరూపం ,అన్నానికి అంత ప్రాముఖ్యత. మంగళవారం రోజున లయన్ దారం కుమారస్వామి జన్మదిన సందర్బంగ బస్టాండ్ లో బాటసారులకు కిచిడి అన్న ప్రసాద వితరణ చేసినారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు నాళ్ళ కృష్ణమూర్తి సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి రమణా రెడ్డి ఫస్ట్ లయన్ లేడీ నాళ్ళ అనసూయ లయన్ దారం ప్రభావతి లయన్ తమ్మి .కరుణశ్రీ ఆర్టీసీ సిబ్బంది ప్రయాణి కులు తదితరులు పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



# శకుంతల మృతికి నాగండ్ల దీపక్ చౌదరి సంతాపం

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

ఖమ్మం 49వ డివిజన్ మామిళ్లగూడెం ప్రాంతానికి చెందిన కొదుమూరి కుమారస్వామి అత్త శ్రీమతి శకుంతల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శకుంతల భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి దుఃఖంలో తాము పాలుపంచుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏడు నూతల ప్రభాకర్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొని శకుంతల కి నివాళులర్పించారు.



# సామ రూపేష్ రెడ్డిని సత్కరించిన గండ్రత్ సుజాత.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 6 అక్టోబర్ (మన నేషనలిస్ట్)**

ఈనెల 4న నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలలో సొసైటీ నూతన సభ్యునిగా 700 పైచిలుకు ఓట్లతో గెలిచిన సామ రూపేష్ రెడ్డిని టిపిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ గండ్రత్ సుజాత పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆమె నివాసంలో గండ్రత్ సుజాతను కలిసిన సామ రూపేష్ రెడ్డికి ముందుగా అభినందనలు తెలిపిన ఆమె ఎలాంటి తారతమ్యం లేకుండా లాభాపేక్షను పట్టించుకోకుండా అన్ని సమయాల్లో ప్రజలందరికీ అందుబాటులో ఉంటారని అన్నారు.సమాజసేవే మార్గంగా ఆలోచించే సామ రూపేష్ రెడ్డికి ఈ ఎన్నికల్లోను ఉద్యోగ ఉపాధ్యాయులు సైతం మద్దతు తెలిపి 764 ఓట్లను వేయడం ఆయన సేవను మరింతగా గుర్తు చేస్తుందని తెలిపారు.రానున్న రోజుల్లోనూ మానవతా దృక్పథంతో మరింత సేవా కార్యక్రమాలు చేసేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.ఇందులో గండ్రత్ ఆశన్న,సొసైటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,వెంకటి,రాజేశ్వర్,కన్య ప్రభాకర్ రెడ్డి,సుధీర్ రెడ్డి,వినోద్,వెంకటి,నర్సింగ్,తదితరులు ఉన్నారు.



# ఖమ్మంను కరువు జిల్లాగా ప్రకటించాలి 12న కలెక్టరేట్ వద్ద ధర్నా

## విద్యుత్ కోతలను నివారించాలిరైతు సంఘం సమావేశంలో బాగం హేమంతరావు

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల ప్రకటన విషయంలో దక్షిణ భారతదేశం పట్ల తీవ్ర వివక్ష ప్రకటించిందని ఇక్కడ పండే ప్రధాన పంటలకు సంబంధించి ముఖ్యంగా వరి, పత్తి, మిర్చి పంటలకు మద్దతు ధరను ప్రకటించకపోవడం శోచనీయమని తెలంగాణ రాష్ట్ర -రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. ఎల్నినో వల్ల ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల నష్టాన్ని -అంచనా వేసి కరువు జిల్లాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మంజిల్లా సమితి సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ విద్యుత్ కోతలను నివారించాలని, కరువు జిల్లాలుగా ప్రకటించాలని, పంటల బీమాను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి, పత్తి, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వరికి -ఎకరాకు రూ. 30వేలు, పత్తి, మిర్చికి రూ. 50వేలు, ఇతర పంటలకు రూ. 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన హేమంతరావు డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు దారుణంగా విధిస్తున్నారని ఒక పక్క సాగునీరు లేక పంటలుండిపోతుంటే మరో పక్క భూగర్భ జలాలు ఉన్న -విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని, నాణ్యమైన విద్యుత్ను 24 గంటల పాటు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. దారుణమైనకోతల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్ట పోతుందని హేమంతరావు తెలిపారు. రైతు బీమాను అమలు చేయడం లేదని రైతు -బీమాను నిలిపివేసిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది రైతులు వివిధ కారణాలతో చనిపోయారని హేమంతరావు తెలిపారు. తక్షణం -రైతు బీమా, పంటల బీమా పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. ఇప్పటికే పత్తి దిగుబడి ప్రారంభమైనందున సిసిఐ కేంద్రాలను -ఏర్పాటు చేసి క్వింటా రూ.10వేల చొప్పున పత్తిని కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎరువుల యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని యాప్ను రద్దు చేసి స్వేచ్ఛగా మార్కెట్లో -ఎరువులు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను సకాలంలో కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని -ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి ప్రభుత్వ తాత్సర్యం శాపంగా మారిందని సరైన సమయంలో సీతారామ ప్రాజెక్టు -పూర్తి చేసి ఉంటే ఈనాడు ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదని ఉమ్మడి జిల్లా ప్రజలకు గోదావరి జలాలతో కరువు ఉండేది కాదన్నారు. ఇప్పటికైనా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రైతు సంఘం బాధ్యులు పాల్గొన్నారు.




# రంగలీల మైదానంలో జరిగే బతుకమ్మ దసరా పండుగల ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి కొండ సురేఖ....

**వరంగల్ మన నేషనలిస్ట్ ప్రతినిధి అక్టోబర్ 6.**

వరంగల్ నగరంలోని రంగలీల మైదానంలో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి కొండ సురేఖ. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా మహిళలు ఎక్కువ గా పాల్గొంటారు. కాబట్టి వారికి పారిశుద్ధ్యం. త్రాగునీరు. ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో పనులను పర్యవేక్షించుకోవాలని. ముఖ్యంగా దసరా రోజు రావణ వధ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతారు కాబట్టి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంటు ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ముఖ్యంగా ఎమర్జెన్సీ పరిస్థితిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా రహదారులను ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగము ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద. పోలీస్ కమిషనర్ ఎం శ్వేత. మున్సిపాలిటీ కమిషనర్ టి వెంకన్న.వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్. ఉత్సవ కమిటీ సభ్యులు నాగపురి సంజయ్. ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# బోర్నపల్లిలో ఎంపీడీవో చిరంజీవి పర్యటన

**మన నేషనలిస్ట్రాయికల్ అక్టోబర్ 6**

బోర్నపల్లి.గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో చిరంజీవి ఈ సందర్భంగా గ్రామంలోని గోదావరి నది వద్ద రానున్న పుష్కరాల పనుల కొరకై మరియు అవసరమైన మౌలిక వసతుల కొరకు స్వయంగా వచ్చి పర్యవేక్షించారు మరియు గ్రామం లో కూడా కొన్ని వీధులను సందర్శించారు గ్రామంలో అవసరమైన చోట డ్రైనేజీల కొరకు సీసీ రోడ్ల కొరకు ప్రతిపాదనలు తయారు చేయడానికి సంబంధిత శాఖల వారికి నివేదించుతానని తెలియజేసినారు ఈ సందర్భంగా సర్పంచ్ రాజవ్వ ఉప సర్పంచ్ భూమేష్ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కోడిపెల్లి ఆంజనేయులు వార్డు సభ్యులు రాజేశం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు రాగుల సత్యం విడిసి చైర్మన్ కొంతం రవీందర్ గ్రామస్తులు పాల్గొన్నారు



# పెన్ పహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

## డాక్టర్ ధారావత్ రాజేష్ నాయక్

**పెన్ పహాడ్ అక్టోబర్ 6 మన నేషనలిస్ట్:**

పెన్ పహాడ్ మండల కేంద్రంలో మెరుగైన వైద్యం అందిస్తూ అన్ని రకాలుగా వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని మండల వైద్యాధికారి ధారావత్ రాజేష్ నాయక్ అన్నారు మంగళవారం ఆశా కార్యకర్తలకు జిల్లా అధికారుల దిశానిర్దేశం ఆదేశం సారం గర్భిణుల వివరాల నమోదు 100 శాతం పూర్తి కావాలని, కాన్పులన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే జరిగేలా ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (గాజ) 'ఆశా డే' సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి స్టాటిస్టికల్ ఆఫీసర్ బాసిత్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ మత్స్యగిరి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ (గాఎచీూ) శిరోమణి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు పూర్తి బాధ్యతతో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ఆన్లైన్ నివేదికలను, రికార్డులను ఎప్పటికప్పుడు త్వరితగతిన నవీకరించాలని (అప్డేట్ చేయాలని) ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ అజెండా ప్రకారం.. స్వచ్ఛ భారత్ స్పెషల్ డ్రైవ్, ఇంటింటి జ్వరాల సర్వే, గర్భిణులు మరియు పిల్లల ఆరోగ్య సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, హెచ్పీవీ (నూఎ) వ్యాక్సినేషన్ డ్రైవ్, టీబీ, డెంగ్యూ, మలేరియా, ఎన్సీడీ (చీజణ) స్క్రీనింగ్ తదితర ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రాజేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సైదమ్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పద్మ, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్, ఎం.ఎల్.హెచ్.పి (మీనూ)లు, హెల్త్ అసిస్టెంట్లు (పురుష, మహిళ), ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేసిన.కలెక్టర్ స్నేహ శబరిష్ .

**తొర్రూర్ అక్టోబర్ 6 (మన నేషనలిస్ట్)**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, తొర్రూరు మండల,కేంద్రంలో,గల,మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల,విద్యార్థులతో ,మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు విద్య బోధనలు, డైట్ మెనూ, యూనిఫామ్, నోట్ బుక్స్, తదితర అంశాలపై వివరంగాఅడిగి,తెలుసుకున్నారు,ప్రతిక్లాస్,రూమ్, తిరుగుతూ విద్యా,బోధనలను, పరిశీలించారు.స్టోర్ గదిని పరిశీలించి నిత్యవసర వస్తువుల యొక్క నాణ్యత, గడువు తేదీలను పరిశీలించారు, స్టోర్ రిజిస్టర్ ను చెక్ చేశారు, ప్రభుత్వం కల్పిస్తున్న పక్క డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైనఆహార,పదార్థాలతో వేడివేడిఆహారాన్ని,అందించాలని, వంట సిద్ధం చేసే సిబ్బందికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు సిద్ధం చేయాలన్నారు, కిచెన్,షెడ్యూలు,ఎప్పటికప్పుడుపరిశుభ్రంగా,ఉంచుకోవాలని, తరగతి గదులలో నిరంతరం విద్యుత్,స్వచ్ఛమైన,త్రాగునీరు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు.పిల్లలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తుగా వారిని గమనిస్తూ ఉండాలనిమానసిక,స్థితిగతులను శిక్షణ తరగతుల నివారి నిర్వహించాలని తెలిపారు, నూతన విద్యా విధానం టెక్నాలజీ డిజిటల్ తరగతులు నిర్వహించి అత్యుత్తమ ఫలితాలను సాధించడం కోసం కృషి చేయాలని తెలిపారు, ప్రతి సబ్జెక్టు తోపాటు ఇంగ్లీష్ సబ్జెక్టు పై ప్రావీణ్యత వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.పిల్లలకు షెడ్యూలు ప్రకారం బోధనా తరగతులు నిర్వహించాలని టెస్ట్ ,నోట్బుక్కులు,యూనిఫార్ములు అందించాలని, సూచించారు.వసతి గృహం ప్రాంగణంలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేయాలని అట్టి తాళపు చెవి ప్రత్యేక అధికారి వద్ద ఉండాలని తెలిపారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని నాగలక్ష్మి, తొర్రూరు ఆర్డీవో గణేష్, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,, మున్సిపల్,కమిషనర్ వి .శ్యాంసుందర్,ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త మున్సిపల్ భవనంలో పగుళ్లు.. అధికారుల పర్యవేక్షణ ఏది?

## గ్రౌండ్ ఫ్లోర్ గచ్చుకు పగుళ్లు.. నిర్మాణ నాణ్యతపై అనుమానాలు

### పనుల పర్యవేక్షణపై ప్రజల ప్రశ్నలు

### ప్రజాధనంతో నిర్మించిన భవనంపై సమగ్ర తనిఖీకి డిమాండ్

**మన నేషనలిస్ట్రాయికల్ అక్టోబర్ 6:**

ప్రజాధనంతో నిర్మించిన కొత్త మున్సిపల్ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ గచ్చుకు పగుళ్లు ఏర్పడటం పై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. భవనం నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలను సంబంధిత అధికారులు ఏ మేరకు పర్యవేక్షించారు? పనులు పూర్తయ్యే ముందు నాణ్యతను పరిశీలించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కొత్తగా నిర్మించిన భవనంలోనే పగుళ్లు కనిపించడానికి కారణాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. పగుళ్ల కు నిర్మాణ లోపాలే కారణమా, లేక ఇతర సాంకేతిక కారణాలున్నాయా అనే అంశాన్ని నిపుణులతో పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజాధనం వెచ్చించి చేపట్టిన నిర్మాణ పనుల నాణ్యత, అధికారుల పర్యవేక్షణ, గుత్తేదారు నిర్వహించిన పనులు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన జరపాలని స్థానికులు కోరుతున్నారు. సాంకేతిక పరిశీలనలో నిర్మాణ లోపాలు నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజాధనంతో నిర్మించిన భవనం విషయంలో నాణ్యతపై ప్రశ్నలు తలెత్తినప్పుడు వాటిపై అధికారులు పారదర్శకంగా వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు



# రోడ్డుపై భిక్షాటన చేస్తున్న చిన్నారులను చేరదీసిన పట్టణ సీఐ కరుణాకర్....

## "చదువుకుంటారా.. చదివిస్తా" అంటూ ఆప్యాయంగా పలకరింపు,...

**మన నేషనలిస్ట్ రాయికల్ అక్టోబర్ 06**

చేతుల్లో పుస్తకాలు పట్టుకుని బడికి వెళ్లాల్సిన చిన్నారులు.. భిక్షాపాత్రలు పట్టుకుని రోడ్డుపై నిల్చున్న దృశ్యం జగిత్యాల పట్టణంలో కలచివేసింది. ఎండను సైతం లెక్కచేయకుండా తల్లిదండ్రులతో కలిసి భిక్షాటన చేస్తున్న నాలుగైదేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులను చూసిన జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ చలించిపోయారు. విధులకు వెళ్తున్న సమయంలో తహసీల్ చౌరస్తా వద్ద ఈ దృశ్యం ఆయన దృష్టికి రావడంతో వెంటనే వాహనాన్ని ఆపి చిన్నారుల వద్దకు వెళ్లారు.చిన్నారులను ఆప్యాయంగా చేరదీసిన సీఐ కరుణాకర్ వారితో కొద్దిసేపు మాట్లాడారు. "చదువుకుంటారా.. మిమ్మల్ని చదివిస్తా" అంటూ వారిలో భరోసా నింపారు. పోలీసు అధికారి వెంట వస్తామని చిన్నారులు చెప్పడంతో వారిని ఆటోలో ఎక్కించి సురక్షితంగా తరలించారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందించి, చిన్నారుల సంక్షేమం, విద్య, భద్రతకు సంబంధించిన తదుపరి చర్యలు చేపట్టేలా చర్యలు ప్రారంభించారు. సాధారణంగా విధుల్లో భాగంగా వెళ్లిపోకుండా, చిన్నారుల పరిస్థితిని గమనించి వెంటనే స్పందించిన సీఐ కరుణాకర్ చొరవ అభినందనీయం. పోలీసు విధుల్లో నేర నియంత్రణతో పాటు సమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా చిన్నారుల భద్రత, సంక్షేమంపై కూడా పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది.



# అనారోగ్యంతో బాధపడుతున్న సౌమ్య. రూ.2 లక్షల ఎల్ ఓ సి.మంజూరు చేసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి.

**తొర్రూర్ అక్టోబర్ 06(మన నేషనలిస్ట్)**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే,క్యాంపు,కార్యాలయంలో పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన సౌమ్య కి అనారోగ్య రీత్యా అత్యవసర చికిత్స నిమిత్తం రూ.2 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించి,లెటర్ అందజేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద,మధ్యతరగతి,కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం అందక ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అవసరమైనసహాయాన్ని,అందిస్తున్నామని, సౌమ్య త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈకార్య క్రమంలోతొర్రూర్, మున్సిపల్, చైర్మన్.తూణం .శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ. రజని రాజశేఖర్, తొర్రూర్. మాజీ సర్పంచ్,ప్రస్తుత,కౌన్సిలర్.చాపల.బాపిరెడ్డి, మాజీ,సర్పంచ్శ్రీ. పెదగాని .సోమయ్య, తొర్రూర్, మాజీసర్పంచ్. ప్రస్తుత, కౌన్సిలర్.పెదగాని .కళావతి, తొర్రూర్ పట్టణ కాంగ్రెస్పార్టీఅధ్యక్షులు .కౌన్సిలర్ ముద్దసాని. సురేష్, కౌన్సిలర్ బసవపోయిన. ఐలమ్మ,, కాంగ్రెస్ పార్టీ నాయకులు బసవ బోయిన.రాజేష్ లు పాల్గొన్నారు.



# నవరాత్రులు ప్రశాంతంగా ముగియడంలో జర్నలిస్టుల సహకారం అభినందనీయం
## 112 సేవలతో నేరాల నియంత్రణకు మరింత బలం
### వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పాటించాలి ప్రతి ఇంటికీ సీసీ కెమెరా.. ప్రజల భద్రతకు రక్షణ కవచం

**ఇబ్రహీంపట్నం, 06 అక్టోబర్ మన నేషనలిస్ట్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగియడంలో పోలీసులతో పాటు స్థానిక జర్నలిస్టులు అందించిన సహకారం అభినందనీయమని డీసీపీ నారాయణ రెడ్డి అన్నారు. పండుగల సమయంలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పోలీసులకు సహకరిస్తూ వార్తల ద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. బోనాలు, నవరాత్రుల సందర్భంగా భారీగా ప్రజలు తరలివచ్చినప్పటికీ పోలీసుల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు డీసీపీ పేర్కొన్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య వారధిగా జర్నలిస్టులు వ్యవహరించడం వల్ల భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలు చేయగలిగామని తెలిపారు. 112 అత్యవసర సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత నేరాల నియంత్రణకు మరింత బలం చేకూరిందని డీసీపీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే 112 కు సమాచారం అందించాలని సూచించారు. సమస్యలను ముందు గానే పోలీసుల దృష్టికి తీసుకు రావడం ద్వారా అనేక ఘట నలను నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహన దారులు రహదారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీసీపీ సూచించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లు నడిపే వారు సీట్‌బెల్ట్ ధరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధను ఉల్లంఘించడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి ఇంటికీ సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి కాలనీల్లో, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు మరింత సహకరించవచ్చని డీసీపీ నారాయణ రెడ్డి తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రతలో పోలీసులతో పాటు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసులు--ప్రజలు--జర్నలిస్టులు సమన్వయంతో పనిచేస్తే ఇబ్రహీంపట్నం డివిజన్‌ను మరింత సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దవచ్చని డీసీపీ నారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసీపీ కెవిపి రాజు, సిఐలు మహేందర్ రెడ్డి ఫ్యూచర్ సిటీ సిఐ, మంచాల, యాచారం, మాడ్గుల సిఐలు పాల్గొన్నారు.

# పనుల పురోగతిని పరిశీలించిన అధికారులు
## భద్రతా చర్యలు చేపట్టాలని..
### నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని సూచన

**ఖానాపూర్ మండలం అక్టోబర్ 06,మన నేషనలిస్ట్.**

గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుదరావుపేట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అధికారులు అక్కడ నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవన పనుల పురోగతిని పరిశీలించారు. భవనం వద్ద భద్రతా చర్యల్లో భాగంగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి బాలును ఆదేశించారు.అనంతరం రాగంపేట, రంగాపూర్ గ్రామపంచాయతీలను సందర్శించి వీవో భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పనులు ఆలస్యం కాకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అంగన్‌వాడీ, వీవో భవనాలతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాల మరమ్మతు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఏఈ పీఆర్ ఉదయ్‌తో చర్చించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల పనుల్లో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ పర్యటనలో ఎంపీడీవో, ఏఈ పీఆర్ ఉదయ్, పంచాయతీ కార్యదర్శులు బాలు, అబేదా, రాగంపేట సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# దసరా, సద్దుల బతుకమ్మకు పటిష్ఠ ఏర్పాట్లు
## ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి కొండా సురేఖ

**వరంగల్ జిల్లా అక్టోబరు 06,మన నేషనలిస్ట్.**

దసరా, సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి కొండా సురేఖ సూచించారు. రంగలీల మైదానం, ఉర్సుగుట్ట, కరీమాబాద్, ఉర్సు ప్రాంతాల్లో నిర్వహించనున్న దసరా ఉత్సవాలు, రావణ వధ కార్యక్రమం, సద్దుల బతుకమ్మ పండగ ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. బారికేడింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లోనూ అవసరమైన సౌకర్యాలు కల్పించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రావణ వధ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్ తీగలు, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు, లైటింగ్ వ్యవస్థలను ముందుగానే తనిఖీ చేయాలని అన్నారు.ఉత్సవ ప్రాంగణాల్లో నిరంతర తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణతోపాటు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, అత్యవసర మార్గాలను ముందుగానే గుర్తించి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. జనసమ్మర్థం అధికంగా ఉండే ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలన్నారు.ప్రజల భద్రతే తొలి ప్రాధాన్యంప్రజల భద్రతే తొలి ప్రాధాన్యంగా అధికారులు పనిచేయాలని కొండా సురేఖ అన్నారు. ఉత్సవాల సందర్భంగా తలెత్తే చిన్నపాటి సమస్యలను సైతం ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమాలు పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.సద్దుల బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ వేడుకల్లో అందరూ సురక్షితంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేయడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. దసరా, సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీసు కమిషనర్ ఎన్. శ్వేత, మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, ఉత్సవ కమిటీ సభ్యులు నాగపురి సంజయ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించిన కలెక్టర్ మను చౌదరి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6:**

కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా కాలేజీలో విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న వసతులు, సౌకర్యాలపై ప్రిన్సిపల్ నాగేంద్రను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కాలేజీలో ఉదయం ఇంటర్మీడియట్ తరగతులు, మధ్యాహ్నం డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనం, తరగతి గదులు, టాయిలెట్లు, ప్రయోగశాలలు తదితర సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. కాలేజీ మూడు ఎకరాల విస్తీర్ణంలో కొనసాగుతోందని ప్రిన్సిపల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు విద్యార్థులకు సరిపోతున్నప్పటికీ అదనంగా ఏడు తరగతి గదులు అవసరమని, వాటిని పై అంతస్తులో నిర్మించాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అదనపు తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించేందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను పంపిస్తామని తెలిపారు. అధికారులు పరిశీలన అనంతరం అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, కాలేజీ ప్రిన్సిపల్ నాగేంద్ర, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలను అడ్డుకోవాలి
## ఎన్నికల సంఘం ఏకపక్ష ధోరణికి నిరసనగా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా

**ఇబ్రహీంపట్నం, 06 అక్టోబర్ మన నేషనలిస్ట్**

రంగారెడ్డి జిల్లా, ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణికి నిరసనగా, ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, అనంగల్ల యాదయ్య, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, మానిపాటి వెంకటేష్, దాసరమోని రమేష్, కసరమోని రాజేష్ యాదవ్, లక్ష్మా నాయక్, సాయితేజ, పాండాల శ్రీనివాస్, ఎండీ అశ్రఫ్, బద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ పరిరక్షణ కోసం ఐక్య కూటమి నీ గెలిపించండి.
## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు.
### డిపో వద్ద ఆర్టీసీ ఎన్నికల విస్తృత ప్రచారం నిర్వహించిన సిపిఎం జిల్లా నాయకులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబర్ 06.**

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్ డబ్ల్యు ఎఫ్, టి యం యు, టి డబ్ల్యూ యు, ఐ ఎన్ టి యు సి కూటమినీ గెలిపించాలని సిపిఎం నాయకులు ఈరోజు కొత్తగూడెం బస్ డిపో నందు విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఐక్య కూటమికే ఓట్లు వేస్తే ఆర్టీసీ సంస్థ కోసం కట్టుబడి పని చేస్తారని తెలిపారు ఆర్టీసీ సంస్థ ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నం చేస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని వారన్నారు గతంలో 55 రోజుల సమ్మె సందర్భంగా ఆనాటి విఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న కార్మిక ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు వ్యతిరేకంగా విధానాలు అవలంబిస్తే 55 రోజుల సమ్మె చేసిన అనంతరం ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం చేసిన కార్మికుల సత్తా ఏమిటో చాటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు అటువంటి పోరాటాలను శ్రీకారం చుట్టే ఎస్డబ్ల్యుఎఫ్ టీఎంయూ కూటమికే ఆర్టీసీ కార్మికులు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు కార్మికుల పరివారాన్ని మోపి ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా ప్రైవేటు సంస్థలకు అప్పచెబుతున్నా విధానాలను స్వస్తి చెప్పాలంటే ఐక్య కూటమి ద్వారానే సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్తులో కార్మికులకు ఉపయోగ పడే పే స్కేల్ సాధిస్తారని తెలిపారు. సమస్యలు లేని డ్యూటీలు ఉంటాయన్నారు. డిపోల్లో నిరంతరం వస్తున్న సమస్యల పట్ల పోరాటాలు చేస్తారని అన్నారు. ఒక కార్మికుడికి సమస్య వస్తే వారి వెంటే ఉంటారని కార్మికుడి పై పని భారం పెరిగితే ఆ భారం తగ్గేంత వరకు పోరాటం చేస్తారని, అందుకని రాష్ట్రంలో బాణం గుర్తుకు , రీజియన్ లో నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని వారు తెలియజేశారు. జిల్లా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య. రమేష్, జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, కొత్తగూడెం డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల నాగేశ్వరరావు, ఇస్నాపల్లి శామ్యూల్, టి డబ్ల్యూ యు అధ్యక్షులు అనిల్, ప్రమోద్ రామకృష్ణ షరీఫ్ శ్రీనివాసు బాలకృష్ణ రఘు నసూర్ రాంబాబు మరియు కార్మికులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న కు విన్నపం అందజేసిన
## బొమ్మెర శ్రీనివాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబర్ 06.**

కొత్తగూడెం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల ఎస్సీ హోదా తొలగించి అన్యాయం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని అన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తోట దేవి ప్రసన్న ను కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కలిసి వివరించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల ఎస్సి హోదా తొలగించి (నాన్ ట్రైబ్స్) గిరిజనేతరులుగా అభియోగం మోపి అభివృద్ధి పరంగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి అమలు చేసే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ను కోరారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనగ వెంకటేశ్వర్లు,చీకటి కార్తీక్, పాలు, దార చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



# ‘వికసిత్ భారత్ సంకల్ప సేవా జ్యోతి యాత్ర’కు కదలిరండి.
## -తుమ్మల శ్రీనివాసరావు పిలుపు.

**బయ్యారం,మన నేషనలిస్ట్,అక్టోబర్ 6.**



భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నేడు కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించనున్న “వికసిత్ భారత్ సంకల్ప సేవా జ్యోతి యాత్ర” కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ ఫైనాన్స్ సెల్ కన్వీనర్ తుమ్మల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ఉదయం 9:30 గంటలకు ప్రసంగిస్తారని తెలిపారు.ప్రధాని ప్రసంగానికి సంబంధించిన లైవ్ ప్రోగ్రాం స్క్రీన్లను కూడా అక్కడ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రధాని ప్రసంగం ముగిసిన అనంతరం సేవా జ్యోతి యాత్ర కొనసాగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని జిల్లా బీజేపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ప్రతి ఒక్కరూ నేటి ఉదయం 7:00 గంటలకే తమ మండల కేంద్రాల్లో తప్పనిసరిగా హాజరై కొత్తగూడెం పయనం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సుజాతనగర్ కేంద్రంలో రూ.10 కోట్లతో కళాశాల, పబ్లిక్ స్కూల్ కొత్తగూడెం కార్పొరేషన్ రూపురేఖలు మారుస్తా

## మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాంనాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సుజాతనగర్ పట్టణంలో అభివృద్ధి పనుల సందడి

### రూ.5.33కోట్లతో 37 అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబర్ 06.**

సుజాతనగర్ కొత్తగూడెం సుజాతనగర్ కేంద్రంలో రూ.10 కోట్ల వ్యయంతో త్వరలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల నిర్మాణాలు చేపట్టబోతున్నామని, ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడాన్ని గర్వంగా భావిస్తున్నానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ పట్టణం కోమటిపల్లి, నిమ్మలగూడెం, నాయకుల గూడెం, దేగలమడుగు, లెనిన్ నగర్, లక్ష్మీదేవిపల్లి, మంగపేట, సుజాతనగర్, నర్సింహసాగర్ పరిధిలోని 20, 21, 23 డివిజన్లలో మొత్తం రూ.5.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్లు, పార్కులు, ఇతర 37 అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా 20వ డివిజన్‌లో రూ.1.99 కోట్లతో 16 పనులకు, 21వ డివిజన్‌లో రూ.1.43 కోట్లతో 9 పనులకు, 23వ డివిజన్‌లో రూ.1.91 కోట్లతో చేపట్టనున్న 12 అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ..డివిజన్లలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి దశలవారీగా ప్రజలకు అందు బాటులోకి తెస్తున్నామని, తద్వారా కొత్తగూడెం కార్పొరేషన్ రూపు రేఖలు మారుస్తానని స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా అధికారులు పర్య వేక్షించాలని స్పష్టం చేశారు. కేటాయించిన ప్రజాధనం సద్విని యోగమయ్యేలా చూస్తూ, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నగర మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, మండే హనుమంతరావు, కమిషనర్ సుజాత, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎస్ హెచ్ ఓ కళ్యాణి, కార్పొరేషన్ మేనేజర్ సత్యనారాయణ, డీఈ నరేష్, ఏఈ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ అర్చిత, విద్యుత్ ఏఈ కిషన్, వార్డు ఆఫీసర్లు రవికుమార్ విజయలక్ష్మి, మల్లిక, కృష్ణకుమారి, కార్పొరేటర్లు అనిత, శ్రావణి, స్థానిక నాయకులు భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, ఈర్ల మల్లేష్, తాళ్లూరి పాపారావు, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, భాగం కృష్ణ, బానోత్ వెంకట్, మంగ్యా, చందర్, హత్తిరామ్, కున్సోత్ శంకర్, భీమా, గుగులోత్ రవి, బండి రమేష్, దండు సురేష్, గడ్డం రాజేందర్, లావుడియా గోపి తదితరులు పాల్గొన్నారు.



# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల నిబంధనల అమలుపై సమీక్ష

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మన నేషనలిస్ట్**

జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల రిజిస్ట్రేషన్, రెన్యూవల్, తనిఖీలు, చట్టపరమైన నిబంధనల అమలుపై జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల రిజిస్ట్రేషన్, రెన్యూవల్ ప్రక్రియ, తనిఖీ విధానాలు, ఫైర్ సేఫ్టీ ఎన్ఓసీ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.తనిఖీల సందర్భంగా అధికారులు సేకరించిన ఆధారాలు, పరిశీలించిన అంశాలు, తనిఖీలు నిర్వహించిన అధికారుల వివరాలతో నివేదికలను పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో రాత్రి వేళల్లోనూ తనిఖీలు నిర్వహించాలని, 24 గంటల వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొంటున్న సంస్థల్లో వాస్తవంగా సేవలు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్లలో ఓటీసీ మందుల విక్రయం, ప్రిస్క్రిప్షన్ నిబంధనలు, ఔషధ నియంత్రణ చట్టాలకు అనుగుణంగా మందుల విక్రయం జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించాలని, సంబంధిత రికార్డులను తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ వివరాలు, అందిస్తున్న వైద్య సేవలు, తప్పనిసరిగా ప్రదర్శించాల్సిన డిస్‌ప్లే బోర్డులను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రకటనలు, హామీలు లేదా ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని స్పష్టం చేశారు.వివిధ శాఖల నుంచి, ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా అందిన ఫిర్యాదులపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినప్పుడు సంబంధిత చట్టాల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం కోసం 112 ఎమర్జెన్సీ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్లలో ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణహిత పద్ధతుల అమలుపై కూడా చర్చించారు. జిల్లాలో అమలులో ఉన్న అన్ని చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.చేపట్టిన చర్యలకు సంబంధించిన చర్యల నివేదికలను (ఏటీఆర్) సిద్ధం చేసి తదుపరి జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశంలో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆనంద్, ఏసీపీలు ఎస్. చక్రపాణి, శ్రీకృష్ణ ప్రసాద్, ఐఎంఏ ప్రతినిధి వెంకటేశ్వరరావు, డిప్యూటీ డెమో వసంతకుమారి, వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

## ఇందిరమ్మ టవర్స్ వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

### 5,218 మంది అర్హుల నుంచి లక్కీ డ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మన నేషనలిస్ట్ హైదరాబాద్**

క్యూర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా ఏడాది గడువును కాంట్రాక్టర్లకు నిర్దేశించామని అయితే ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ. 90 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా ఇస్తామని చెప్పామని వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సహచర మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కే.పీ, వివేకానంద, పలువురు లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ టవర్స్ ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను బహిరంగంగా లక్కీ డ్రా ద్వారా చేపట్టి, 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను కూడా లబ్ధిదారులకు తెలియజేయ డంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అంద జేస్తామని చెప్పారు. ప్రస్తుతం కేటాయించిన ఇళ్లతో కార్యక్రమం ముగియదని, మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే సూచనలు చేసినట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. "మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి.. నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం మీకు కలగాలి" అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు.పేదల చిన్న చిన్న కోరికలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.పేదవాడి సొంతింటి కలను కేవలం హామీగా కాకుండా, కార్యరూపంలోకి తీసుకువస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ సెక్రటరీ వి.పి. అగౌతమ్, కలెక్టర్ మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యం.

## గంధంపల్లిలో కేంద్ర,జిల్లా బృందాల తనిఖీలు.

**బయ్యారం,మన నేషనలిస్ట్,అక్టోబర్ 6.**

కుష్టు వ్యాధి నిర్మూలన,వ్యాధి గుర్తింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా మంగళవారం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నతాధికారుల బృందం సందర్శించింది.కేంద్ర పరిశీలకులు డాక్టర్ భాగ్యజ్యోతి,డాక్టర్ ఎన్.రాజు,జిల్లా కార్యక్రమాధికారి డాక్టర్ అర్జున్ లతో కూడిన బృందం ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.?ఈ సందర్భంగా బృందం సభ్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కుష్టు వ్యాధికి సంబంధించిన నివేదికలను,నమోదు పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం క్షేత్రస్థాయిలో వ్యాధి గుర్తింపు జరుగుతున్న తీరుపై విభాగపు అధికారులు,ఆరోగ్య మహిళా ప్రతినిధులు,ఆశా కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో అనుమానిత లక్షణాలు ఉన్నవారిని ముందస్తుగా ఎలా గుర్తిస్తున్నారు,వారికి అందిస్తున్న వైద్య సేవలు ఎలా ఉన్నాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.?ఈ కార్యక్రమంలో జిల్లా పారామెడికల్ అధికారి సతీష్ రెడ్డి,వెంకటేశ్వర చారి,వాల్యా,స్థానిక వైద్యాధికారి ఉస్మాన్,సిబ్బంది పాల్గొన్నారు.



# కేటీపీఎస్ 8వ దశ విస్తరణ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల

### కేటీపీస్ సాధన సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశంలో కొత్వాల

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబర్ 06.**

పాల్వంచలోని విద్యుత్ కర్మాగారం కేటీపీఎస్ 8వ దశ విస్తరణ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేటీపీఎస్ 8వ దశ విస్తరణ సాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్ లో సోమవారం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పాల్వంచకు చెందిన రాజకీయ పార్టీలు, అనుబంధ సంఘాలు, కార్మిక సంఘాలు, వర్తక సంఘం, కుల సంఘాల వారితో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రేణుక చౌదరి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కేటీపీఎస్ విస్తరణకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ నేతలు జమ్ముల సీతారాం రెడ్డి మంగీలాల్, సమీర్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాల నిఘా నీడలో ముడుమాల్ గ్రామం: ఎస్సై నవీద్

**కృష్ణ మన నేషనలిస్ట్**

నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని కృష్ణ ఎస్ఐ నవీ నవీద్ తెలిపారు. మూడు మల్ గ్రామంలో గ్రామ, సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దల సహకారంతో రూ.1,40,000/- వ్యయంతో మొత్తం 06 అధునాతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా ఎస్ఐ నవీద్ సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలోని ముఖ్యమైన ప్రాంతాలు, ప్రధాన రహదారులు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా కొనసాగనుంది. నేరాలను ముందస్తుగా నియంత్రించడంతో పాటు, ఏదైనా నేరం జరిగిన సందర్భంలో నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాల ఫుటేజ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్ఐ తెలిపారు.గ్రామ ప్రజల భద్రతలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ ప్రజలను ఎస్ఐ అభినందించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని, నేను సైతం -- నా గ్రామ భద్రత కోసం సీసీ కెమెరా అనే భావనతో పోలీసులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విపీఓ సురేందర్ బాబు ఏఎస్ఐ, సర్పంచ్ బాలరాజు, ఉప సర్పంచ్ వెంకటేష్, గ్రామ పెద్దలు తిమ్మప్ప, రాఘవేందర్ గౌడ్, దండు రాఘవేంద్ర, దీవీ తిమ్మప్ప, భీమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# స్నేహితుడి ప్రథమ వర్ధంతి వేళ..

## అనాథ పిల్లలకు అన్నదానం చేసి స్ఫూర్తి చాటిన మిత్రబృందం..

### స్నేహం అంటే కలిసి తిరగడం కాదు..మిత్రుడి జ్ఞాపకాలను సమాజ సేవలో సజీవం చేయడమే: స్నేహితులు

**పాలకుర్తి , అక్టోబర్ 6( మన నేషనలిస్ట్ )**

స్నేహం అంటే కేవలం కలిసి తిరగడమే కాదు.. మరణించిన మిత్రుడి జ్ఞాపకాలను సమాజ సేవలో సజీవంగా ఉంచడమేనని నిరూపించారు జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన యువకులు...గ్రామానికి చెందిన ఎదునూరి రాజేష్ సంవత్సరం క్రితం అకాల మరణం చెందారు. ఆయన ప్రథమ సంవత్సర వర్ధంతిని పురస్కరించుకుని, ఆయన తోటి స్నేహితులంతా కలిసి ఒక ఆదర్శవంతమైన కార్యక్రమానికి చేపట్టారు రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.సమాజంలో ఆదరణ కరువైన అనాథ పిల్లల ఆకలి తీర్చాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలోనే మిత్రబృందం అంతా కలిసి 'అమ్మ ఫౌండేషన్' వారి అనాథ పిల్లల ఆశ్రమాన్ని సందర్శించారు.రాజేష్ జ్ఞాపకార్థం అక్కడ ఆశ్రమంలో అనాథ పిల్లలకు హృదయపూర్వకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు స్వయంగా వడ్డించి, వారితో సమయాన్ని గడిపి మిత్రుడి రాజేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాజేష్ ప్రాణమిత్రులు మాచర్ల సునీల్, దుస్సా హరీష్, లోంక శివమణి, పడాల నరేష్, పొన్నం వెంకటేష్, దుస్సా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...



## ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ధనవంతులవుతారు సొంతింటితో ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఇళ్ల విలువ రూ.50 లక్షలకు పైగానే ఉండే అవకాశం

### కొత్త టవర్స్‌లో ప్రార్థనా మందిరాలకు స్థలంపై పరిశీలన

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6(మన నేషనలిస్ట్ ):**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా స్థిరపడటంతోపాటు భవిష్యత్తులో ఆస్తిపరులుగా ఎదిగే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో 480 ఇళ్లతో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌కు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రూ.50 లక్షలకు పైగానే విలువఔటర్ రింగ్‌రోడ్డులోపల కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో భూముల ధరలు భారీగా పెరిగాయని శ్రీధర్‌బాబు అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఎంత వ్యయమైనా భరించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్ణయమని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఆయా ఇళ్ల మార్కెట్ విలువ రూ.50 లక్షలకు పైగానే ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. తద్వారా పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇందిరమ్మ ఇళ్లు దోహదపడతాయని చెప్పారు.ప్రార్థనా మందిరాలకు స్థలందకొత్తగా నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్ సముదాయాల్లో నివసించే ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆలయం, మసీదు, చర్చి వంటి ప్రార్థనా మందిరాల నిర్మాణానికి ప్రత్యేక స్థలం కేటాయించే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.సొంత ఇల్లు కలిగి ఉండటం ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశమని శ్రీధర్‌బాబు అన్నారు. పేదలకు ఇల్లు కల్పించడాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చేపడుతోందని చెప్పారు. కాలుష్య పరిశ్రమల తరలింపు క్యూర్ పరిధిలోని కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నగర శివార్లకు తరలించి ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, వాటిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాల్లో ఒకటని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.




## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గోగు వెంకటేశ్వర్లుకు ఉత్తమ సీసీ అవార్డు

**మన నేషనలిస్ట్ రామన్నపేట మండలం అక్టోబర్ 6**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వృద్ధుల సంఘాలను ఎక్కువగా ఏర్పాటు చేసిన సీసీగా రామన్నపేట మండలం జనంపెల్లి గ్రామానికి చెందిన గోగు వెంకటేశ్వర్లుకు ఉత్తమ అవార్డు అందజేశారు.జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తూ ఎక్కువ సంఘాలను ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డును ప్రదానం చేశారు. డీఆర్డీవో నాగిరెడ్డి, సెర్ప్ సదరం పీఎం శైలజ చేతుల మీదుగా గోగు వెంకటేశ్వర్లు అవార్డును అందుకున్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కు సత్వర చర్యలు

**మన నేషనలిస్ట్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6**

పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు చర్యలు సిరిసిల్ల సర్కిల్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించిన సీఈ బి. అశోక్ రైతులు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని టీజీఎన్‌పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ బి. అశోక్ ఆదేశించారు.మంగళవారం సిరిసిల్ల సర్కిల్ పరిధిలో పర్యటించిన సీఈ కె. అశోక్ ఎల్లారెడ్డిపేట 132/33ఖం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితిని, గంభీరావుపేట సెక్షన్‌లోని గంజిసింగపురం 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను అలాగే 33ఖం గంభీరావుపేట ఫీడర్ ను పరిశీలించి విద్యుత్ లోడ్లు, వోల్టేజ్ స్థాయిలు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, ఫీడర్ల స్థితిగతులు, నిర్వహణ చర్యలను సమీక్షించారు. వ్యవసాయ రంగానికి అందుతున్న విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించాలని సీఈ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలు, లో–వోల్టేజ్ సమస్యలు, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని ముందుగానే అంచనా వేసి, అవసరమైన చోట సామర్థ్య పెంపు చేపట్టాలని సీఈ ఆదేశించారు. రోజువారీగా విఫలమైన ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకొని విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని తెలిపారు. అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్లు, ఫ్యూజులు, ఇతర విద్యుత్ సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.ట్రాన్స్‌ఫార్మర్లను తరలించే సమయంలో తప్పనిసరిగా డిపార్ట్‌మెంట్‌కు చెందిన వాహనాలను మాత్రమే వినియోగించాలని అధికారులకు స్పష్టం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, తరలింపు, ఏర్పాటు తదితర అంశాలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు.ప్రతి సర్కిల్‌లో అధికారులు తమ హెడ్‌క్వార్టర్లలో అందుబాటులో ఉంటూనే క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి విద్యుత్ మౌలిక వసతుల పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని సీఈ కె. అశోక్ స్పష్టం చేశారు. సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర విద్యుత్ మౌలిక వసతుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వినియోగదారుల సమస్యలను సానుకూల దృక్పథంతో విని, వాటిని వెంటనే పరిష్కరించేలా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఈ కె. అశోక్ స్పష్టం చేశారు. సీఈ వెంట రాజన్న సిరిసిల్ల ఎస్‌ఈ శ్రీనివాస్ రావు, డి.ఈ అంజయ్య తదితరులు పాల్గొన్నారు .



# జీవో 76 దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి కలెక్టర్ అంకిత్, ఐఏఎస్.

## పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.

### రికార్డుల ఆధారంగా పారదర్శకంగా పరిశీలన చేపట్టాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబర్ 06.**

కొత్తగూడెం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 76 కింద వచ్చిన దరఖాస్తుల పరిశీలన, స్క్రూటినీ, రికమండేషన్, డిమాండ్ నోటీసుల జారీ, చెల్లింపులపై కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్యతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జీవో 76 కింద జిల్లాలో మొత్తం 4,031 దరఖాస్తులు ఉండగా, 2,267 దరఖాస్తులకు స్క్రూటినీ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన దరఖాస్తులపై విచారణ, సంబంధిత రెవెన్యూ రికార్డుల పరిశీలన పూర్తి చేసి తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తు ఏ దశలో ఉందో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.ఇప్పటికే రికమండ్ చేసిన దరఖాస్తులను కూడా సంబంధిత రికార్డుల ఆధారంగా మరోసారి పరిశీలించి అర్హతలను ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో చేపట్టిన ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, అధికారులు చేసిన విచారణ, సిఫారసులకు సంబంధించిన ఆధారాలను నిర్ధారించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు సుమారు 276 దర ఖాస్తులకు డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వివరించారు. డిమాండ్ నోటీసులు జారీ చేసిన దరఖాస్తులు, చెల్లింపులు చేసిన లబ్ధిదారులు, సేల్ ఆర్డర్లు పూర్తయినవి, పట్టాలు జారీ అయిన కేసులను వేర్వేరుగా గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగూడెం, ఇల్లందు ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు ఎవరి వద్ద పెండింగ్‌లో ఉంది, విచారణ పూర్తయిందా, రికమండ్ చేశారా, డిమాండ్ నోటీసు జారీ చేశారా, చెల్లింపు జరిగిందా అనే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. పాత, కొత్త దరఖాస్తులను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించాలని ఆదేశించారు.ఇప్పటికే పరిశీలన పూర్తయిన దరఖాస్తులను తదుపరి దశకు పంపడంతో పాటు, మిగిలిన దరఖాస్తులపై విచారణను వేగవంతం చేసి పెండెన్సీని తగ్గించాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించిన రికార్డులను క్రమబద్ధీకరించి, భవిష్యత్తులో ఎటువంటి సందేహాలకు తావులేకుండా చర్యలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.



## ఏఐసీసీ పిలుపు మేరకు "సేవ్ డెమోక్రసీ వీక్ -- వోట్ బచావో -- దేశ్ బచావో " కార్యక్రమంలో భాగంగా

### ఆర్ డి ఓ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.గాంధీ విగ్రహం వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేయబడింది.

**మన నేషనలిస్ట్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6**

ఈ కార్యక్రమంలో మండల /పట్టణఅధ్యక్షులు..కార్యవర్గం రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్సి .బీసీ మైనారిటీ మహిళా ఎస్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని చైర్మన్లు పాల్గొననున్నారు. అలాగే సిపిఐ , సిపిఎం , తెలంగాణ జన సమితి (టీజెఎస్ )పార్టీల నాయకులు కూడా పాల్గొన్నారు.




# జనవాస ప్రాంతం మధ్యలో ఎగ్జిబిషన్ నిర్వహించకూడదని కలెక్టర్ కు విజ్ఞప్తి...

**కరీంనగర్ మన నేషనలిస్ట్**



నివాస ప్రాంతం మధ్యలో ఎగ్జిబిషన్ నిర్వహించడానికి చేస్తున్న ఏర్పాట్లపై మరియు సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం మరియు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున ఎగ్జిబిషన్ పెట్టకుండా ఆపగలరని జిల్లా కలెక్టర్ కి కాడె రఘుపతి , దొగ్గలి శ్రీధర్ తాడూరి కృష్ణ అద్దంకి శ్రీకాంత్ తో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ ఆదర్శనగర్ వావిలాలపల్లి ప్రాంతంలో సంబంధిత నివాస ప్రాంతానికి చెందిన నివాసులు ఆ ప్రాంతాలలోని ప్రజలకు కలగబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని , ఒక ప్రైవేట్ ఏజెన్సీ సంస్థ ఎగ్జిబిషన్ నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నది.. ఈ ఎగ్జిబిషన్ వల్ల పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుత ప్రదేశం ఇటువంటి భారీ జన సమూహం మరియు వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేదని , బతుకమ్మ దసరా పండుగలు ఉన్నాయి కారణంగా స్థానికవాసులు ఆందోళన చెందుతున్నారని ముఖ్యంగా ఎగ్జిబిషన్ ప్రాంగణంలో కార్లు ద్విచక్ర వాహనాలు మరియు ఇతర వాహనాలకు తగినంత పార్కింగ్ సౌకర్యం అందుబాటులో లేదు.. గత కొన్ని రోజుల క్రితం అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు మీదికి దూసుకెళ్లిన సంఘటన అందరికీ తెలిసిందే కాబట్టి జనవాస ప్రాంతాలలో ఎగ్జిబిషన్ కు పరిమిషన్ ఇవ్వకూడదని జిల్లా కలెక్టర్ కి , పోలీస్ కమిషనర్ కి , మున్సిపల్ కమిషనర్ కి సమన్వయంగా కోరుచున్నాము..

## ఎస్ ఐ , పిసి ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

### ఈ నెల 10 లోగా స్థానిక స్టడీ సర్కిల్ లో దరఖాస్తు చేసుకోండి

### జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రాజాగంగారం

**మన నేషనలిస్ట్ , సిద్దిపేట బ్యూరో**

: స్థానిక టిజి ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఎస్ ఐ ,పిసి ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి రాజాగంగారం తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి ఎస్ ఐ , పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ధరకాస్తూ చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 10 లోగా స్థానిక టిజి ఎస్సీ స్టడీ సర్కిల్ లో సంబంధిత పత్రాలను అందజేయాలని కోరారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు ఎస్ ఐ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు అప్లై చేసిన అక్నాలాజీమెంట్ కార్డు, ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, కాస్ట్, ఇన్ కం , అధార్ జిరాక్స్ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు స్థానిక టిజి ఎస్సీ స్టడీ సర్కిల్ లో సమర్పించాలని కోరారు. డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ , రిజర్వేషన్ ఆదారంగా సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. వివరాలకు ఫోన్ నం 7989332923 లో సంప్రదించాలని కోరారు.

### ఖమ్మంలో అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ఠాపన

## ఈ నెల 12న శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారి కరకమలములతో శంకుస్థాపన

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ అక్టోబరు 6**

ఖమ్మం పట్టణానికి సరికొత్త ఆధ్యాత్మిక శోభ చేకూరనుంది. మంగళవారం కొత్తగూడెం అల్లిపురం రోడ్డులోని గుడి నిర్మాణ స్థలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ంలో మార్కెట్ చైర్మన్ హనుమంతరావు ,మాజీ కార్పొరేటర్ కమర్తపు మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ మురళి , మాజీ కార్పొరేటర్ రావూరి కరుణ, సైదుబాబు నల్లమల ఆనంద్ మాట్లాడుతూ అల్లిపురం–కొత్తగూడెం రోడ్డులోని ప్రశాంత వాతావరణంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయ శంకుస్థాపన, ప్రతిష్ఠాపన మహోత్సవం ఈ నెల 12వ తేదీ సోమవారం అంగరంగ వైభవంగా, కనుల పండువగా జరగనుంది.తిరుమల తిరుపతి దేవస్థానం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ దివ్య క్షేత్రాన్ని నిర్మిస్తోంది. ఖమ్మం జిల్లా అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణ, ప్రత్యేక సహకారంతో ఈ మహత్తర దేవాలయ నిర్మాణ ప్రక్రియ రూపుదిద్దుకుంటోంది.శ్రీ చిన్న జీయర్ స్వామివారి కరకమలములతో శంకుస్థాపన:ఈ పవిత్ర కార్యక్రమానికి పూజ్యశ్రీ శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య రామానుజ చిన్న జీయర్ స్వామివారు విచ్చేసి, తమ దివ్య కరకమలములతో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. శంకుస్థాపన అనంతరం భక్తులకు శ్రీవారి అనుగ్రహ భాషణం ఆశీస్సుల ప్రవచనం అందజేస్తారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది.భక్తకోటికి హిందూ ధర్మ ప్రచార పరిషత్ పిలుపు:ఖమ్మం జిల్లాలోని భక్తజనం, భజన మండళ్ళు, కోలాట బృందాలు, శ్రీవారి సేవకులు మరియు ఆధ్యాత్మిక అభిమానులందరూ 12వ తేదీ సోమవారం నాటి ఈ పవిత్ర మహోత్సవానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ పిలుపునిచ్చింది. ప్రతి గ్రామం నుండి భక్తులు గోవింద నామస్మరణలతో విచ్చేసి, ఈ దివ్య మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.తేదీ: 12వ తేదీ సోమవారం అల్లిపురం – కొత్తగూడెం రోడ్డు, ఖమ్మం సమర్పణ కర్నాటి రామకృష్ణారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఖమ్మం జిల్లా సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 6300538706 మీడియా సమావేశంలో అల్లిపురం కొత్తగూడెం మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరావు మల్లేష్ గోవిందు. గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.



## స్కూల్ విద్యార్థుల వాహనం, బస్సు ఢీ

**మన నేషనలిస్ట్ బ్యూరో కోరుట్ల న్యూస్(అక్టోబర్ 06):ద**

కోరుట్లలోని వేములవాడ రోడ్డులో మంగళవారం స్కూల్ విద్యార్థులతో వెళ్తున్న వాహనం, ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పదో తరగతి విద్యార్థినితో పాటు ఆటో డ్రైవర్కు తీవ్ర గాయాలు కాగా, పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. కోరుట్ల నుంచి కథలాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది విద్యార్థులను ఆటోలో తరలిస్తుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656